
Email : telanganaveenaoffcial@gmail.com

Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..

epaper.telanganaveena.com | సంపుటి :1 | సంచిక: 357 | హైదరాబాద్ | బుధవారం | 11 -09 - 2024 | పేజీలు: 8 | రూ.3/-






## దేశంలోనే తెలంగాణ
# యంగెస్ట్ స్టేట్

- ఫ్యూచర్ స్టేట్‌గా అభివృద్ధి చేస్తున్నాం
- వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రం
- దేశాభివృద్ధిలో తెలంగాణ కీలక భూమిక
- రుణాన్ని రీ స్ట్రక్చర్ చేసే అవకాశం ఇవ్వాలి
- రాష్ట్రాల పన్నుల వాటాను 41 నుంచి 50శాతానికి పెంచాలి

16వ ఆర్థిక సంఘం భేటీలో సిఎం రేవంత్ సూచన

**తెలంగాణవీణ/హైదరాబాద్,సెప్టెంబర్10:** దేశంలోనే తెలంగాణ యంగెస్ట్ స్టేట్‌అని.. మా రాష్ట్రాన్ని ది ఫ్యూచర్ స్టేట్‌గా పిలుస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ప్రజాభవన్‌లో జరిగిన 16వ ఆర్థిక సంఘం సమావేశంలో రేవంత్ మాట్లాడుతూ.. దేశంలోనే తెలంగాణ వేగంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రమని పేర్కొన్నారు. మన దేశాభివృద్ధిలో తెలంగాణ కీలక పాత్ర పోషిస్తోందన్నారు. బలమైన పునాదులు, చక్కటి ఆర్థిక వ్యవస్థ ఉన్నప్పటికీ... ఆర్థికంగా తెలంగాణ అనేక సవాళ్లను ఎదుర్కొంటోందని అన్నారు. భారీ రుణ భారం తెలంగాణకు సవాల్‌గా మారిందని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. గత ఆర్థిక సంవత్సరం చివరి నాటికి రుణ భారం రూ.6.85 లక్షల కోట్లకు చేరుకుందన్నారు. ఇందులో బడ్జెట్ రుణాలతో పాటు ఆఫ్–బడ్జెట్ రుణాలు ఉన్నాయని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. గత పదేళ్లలో మౌలిక ప్రాజెక్టులకు నిధుల సమీకరణకు ప్రభుత్వం భారీగా అప్పులు తీసుకుందని పేర్కొన్నారు. దీంతో ఇప్పుడు రాష్ట్ర ఆదాయంలో ఎక్కువ భాగం రుణాన్ని తిరిగి చెల్లించడానికే వెచ్చించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. రుణాలు, వడ్డీ చెల్లింపులు సక్రమంగా నిర్వహించకపోతే రాష్ట్ర పురోగతిపై ప్రభావం చూపే అవకాశం ఉందన్నారు. ఈ నేపథ్యంలో రుణాల సమస్యను పరిష్కరించేందుకు మాకు తగిన సహాయం, మద్దతు ఇవ్వాలని కోరుతున్నామన్నారు. రుణాన్ని రీ స్ట్రక్చర్ చేసే అవకాశం ఇవ్వాలని.. లేదా మాకు అదనపు ఆర్థిక సహాయాన్ని అందించాలని రేవంత్ పేర్కొన్నారు. కేంద్ర పన్నుల్లో రాష్ట్రాలకు పంపిణీ చేసే నిధుల వాటాను 41 శాతం నుంచి 50శాతానికి పెంచాలన్నారు. అన్ని రాష్ట్రాల తరపున ఈ డిమాండ్‌ను మీ ముందు ఉంచుతున్నామన్నారు. ఈ డిమాండ్ ను మీరు నెరవేర్చితే.. దేశాన్ని 5 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మార్చాలని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఎంచుకున్న లక్ష్య సాధనకు తాము సంపూర్ణంగా సహకరిస్తామన్నారు. తెలంగాణను తాము ఒక ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దుతామని రేవంత్ అన్నారు.


వివరాలు 2లో

## నేర విశ్లేషణ మాడ్యూల్ అభివృద్ధిలో
# తెలంగాణ ముద్ర



**తెలంగాణవీణ/న్యూఢిల్లీ,సెప్టెంబర్ 10 :** సమన్వయ ప్లాట్‌ఫాంలో నేర విశ్లేషణ మాడ్యూల్ అభివృద్ధిలో తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ చూపిన ప్రతిభకుగానూ కేంద్ర హెూం శాఖ అవార్డును ప్రదానం చేసింది.ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ (I4C) మొదటి ఆవిర్భావ దినోత్సవాన్ని ఢిల్లీ విజ్ఞాన్ భవన్‌లో మంగళవారం నిర్వహించారు. కార్యక్రమంలో కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా చేతుల మీదుగా రాష్ట్ర సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శిఖా గోయల్ అవార్డును స్వీకరించారు. నేర గణాంకాల విశ్లేషణ, నేరాల మధ్య ఉన్న పోలికల ఆధారంగా వాటిని అనుసంధానించడం, నేరగాళ్ల నెట్‌వర్క్‌ను గుర్తించడం, దేశవ్యాప్తంగా ఉన్న చట్ట సంబంధ విభాగాలను సమన్వయం చేసుకోవడంలో తెలంగాణ పోలీసులు పోషిస్తున్న పాత్రను గుర్తించి ఈ అవార్డుకు ఎంపిక చేశారు.

## బీసీ కులగణన మూడు నెలలో
# పూర్తి చేయండి: హైకోర్టు



**తెలంగాణవీణ/హైదరాబాద్,సెప్టెంబర్10:** మూడు నెలల్లో బీసీ కుల గణన పూర్తి చేసి నివేదిక సమర్పించాలని ఆదేశించింది తెలంగాణ హైకోర్టు. బీసీ కులగణన చేయాలని హైకోర్టులో బీసీ సంఘం నేత ఎర్ర సత్యనారాయణ దాఖలు చేసిన పిటిషన్ మంగళవారం నాడు సీజే ధర్మాసనం విచారించింది. బీసీ కుల గణనపై సుప్రీంకోర్టు ఉత్తర్వులు ఉన్నాయని పిటిషనర్ తరపున న్యాయవాది నాగుల శ్రీనివాస్ యాదవ్ వాదనలు వినిపించారు. ప్రభుత్వం తరపున వాదనలు వినిపించిన అడ్వకేట్ జనరల్ కులగణన చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని కోర్టుకు తెలిపారు. దీంతో మూడు నెలల్లో బీసీ కులగణన చేయాలని ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.



## చాకలి ఐలమ్మకు మాజీ సీఎం కేసీఆర్ ఘననివాళి

**తెలంగాణవీణ/హైదరాబాద్,సెప్టెంబర్10:** తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు వీరనారి చిట్యాల ఐలమ్మ వర్ధంతి సందర్భంగా వారి పోరాట స్ఫూర్తిని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్మరించుకున్నారు. తెలంగాణ మహిళాశక్తికి, బహుజన ధీరత్వానికి ఐలమ్మ ప్రతీకగా నిలిచారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనకోసం సాగిన ఉద్యమంలో వారి పోరాట స్ఫూర్తి ఇమిడివున్నదని తెలిపారు. ప్రజావ్యతిరేక పాలనపై ధిక్కారాన్ని ప్రకటించిన చాకలి ఐలమ్మ ప్రతిఘటనా తత్వం ఎల్లవేళలా ఆదర్శమని కేసీఆర్ చెప్పారు. ఐలమ్మ స్ఫూర్తిని కొనసాగించేదిశగా వారి జయంతిని తెలంగాణ ప్రభుత్వం ప్రతి ఏటా అధికారికంగా నిర్వహించాలని గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్ణయించిందని వెల్లడించారు.



# మోదీ అంటే ద్వేషం లేదు..

- రాహుల్ గాంధీ ఆసక్తికర వ్యాఖ్యలు

**తెలంగాణవీణ/వాషింగ్టన్,సెప్టెంబర్ 10:** ప్రధాని నరేంద్ర మోదీపై ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం అమెరికా పర్యటనలో ఉన్న రాహుల్ గాంధీ.. మంగళవారం వాషింగ్టన్లోని జార్జౌన్ యూనివర్సిటీ చర్చా కార్యక్ర మంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మోడీ అంటే తనకు ద్వేషం లేదని అన్నారు. ఆయన్ను ఏనాడూ శత్రువుగా చూడలేదని తెలిపారు. మా ఇద్దరివి వేర్వేరు అభిప్రా యాలు మాత్రమే అని చెప్పుకొచ్చారు. కేవలం ఆయన అభిప్రా యాలను, నిర్ణయాలను మాత్రమే తాను వ్యతిరేకిస్తానని అన్నారు.

# కొండారెడ్డి పల్లి ఇక మోడల్ విలేజ్

- పూర్తిస్థాయి సోలార్ గ్రామంగా మారనున్న సీఎం రేవంత్ రెడ్డి స్వగ్రామం
- 100 శాతం సౌరశక్తి గ్రామంగా కొండారెడ్డిపల్లిని ప్రోత్సహించాలని నిర్ణయం
- ప్రక్రియను ప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వం
- గ్రామంలో పర్యటించి ఇంటింటి సర్వే చేపట్టిన అధికారులు





**తెలంగాణవీణ/హైదరాబాద్,సెప్టెంబర్10:**

తెలంగాణలో పూర్తి సౌరశక్తితో నడిచే తొలి గ్రామంగా కొండారెడ్డిపల్లి రూపుదిద్దుకోనుంది. ఈ గ్రామం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వగ్రామం. 100 శాతం సౌరశక్తితో నడిచే ఆవాసాలకు నమూనాగా నాగర్‌కర్నూల్ జిల్లాలోని ఈ గ్రామాన్ని ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అధికారిక ప్రక్రియను ప్రారంభించింది. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు అధికారుల బృందం మంగళవారం గ్రామంలో ఇంటింటి సర్వే చేపట్టి ంది. టీజీఎస్పీడీసీఎల్ చైర్మన్, ఎండీ ముషారఫ్ ఫారూఖీ, నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ సంతోష్, రెడ్కో వీసీ, ఎండీ అనిల్, సంస్థ డైరెక్టర్ కె.రాములు, ఇతర శాఖల ముఖ్య అధికారులు మంగళవారం కొండారెడ్డి పల్లి గ్రామంలో పర్యటించారు.గ్రామస్థులు, రైతులు, స్థానిక ప్రజా ప్రతినిధులతో అధికారులు మాట్లాడి ఈ పైలెట్ ప్రాజెక్టు వివరాలను తెలిపారు. ఈ గ్రామంలో దాదాపు 499 గృహ వినియోగదారులు, 66 వాణిజ్య వినియోగదారులు, 867 వ్యవసాయ వినియోగదారులు, ఇతర కేటగిరీలతో కలుపుకుని మొత్తం 1,451 మంది వినియోగదారులు ఉన్నారు. ఈ మోడల్ ప్రాజెక్ట్ అమలు చేసేందుకు ఇంటింటి సర్వేను ప్రారంభించారు. ఈ సర్వే ద్వారా గ్రామానికి అవసరమైన సౌర విద్యుత్ కెపాసిటీని అంచనా వేసి డీపీఆర్ తయారు చేసి ఇతర ప్రక్రియలను ముందుకు తీసుకెళ్లనున్నారు.

## పార్టీ మారిన ఎమ్మెల్యేల వ్యవహారంపై
# స్పీకర్ కీలక వ్యాఖ్యలు

**తెలంగాణవీణ/హైదరాబాద్,సెప్టెంబర్10:** పార్టీ ఫిరాయింపుల్లో కోర్టు తీర్పుపై తాము నిబంధనల ప్రకారం నడుచుకుంటామని తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. తాను తీసుకునే నిర్ణయం రాబోయే కాలంలో తెలుస్తుందని చెప్పినట్లు సమాచారం. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి గెలిచిన ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. దీంతో బీఆర్ఎస్, బీజేపీలు పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని హైకోర్టును ఆశ్రయించారు. ఈ క్రమంలో ఇరువైపుల వాదనలు విన్న హైకోర్టు పార్టీ మారిన ఎమ్మెల్యేలపై 4 వారాల్లోగా చర్యలు తీసుకోవాలని స్పీకర్ కార్యాలయాన్ని ఆదేశించింది.ఒకవేళ చర్యలు తీసుకోకుంటే సుమోటోగా తీసుకుంటాని కోర్టు తెలిపింది. కాగా పార్టీ మారిన ఎమ్మెల్యేలపై హైకోర్టు ఇచ్చిన ఈ తీర్పుపై అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ స్పందించారు. పార్టీ ఫిరాయింపుల కేసు కోర్టు పరిధి లో ఉందని, పార్టీ మారిన వారిపై చర్యలకు కోర్టు నాలుగు వారాల గడువు ఇచ్చిందన్నారు. కాగా స్పీకర్ తీసుకునే నిర్ణ యంపై పార్టీ మారిన ఎమ్మెల్యేలతో పాటు ఆయన అనుచరులలో తీవ్ర ఆందోళన కలిగిస్తోంది.



## తెలంగాణలో 4 మెడికల్ కాలేజీల ఏర్పాటుకు ఎన్ఎంసీ అనుమతి

2లో

## భద్రాచలం వద్ద మళ్లీ పెరిగిన వరద

# సచివాలయంలో ఆర్టీసీపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష

**- హాజరైన రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ఇతర ఉన్నతాధికారులు - అవసరాలకు అనుగుణంగా నూతన బస్సుల కొనుగోలు - సంస్థ రుణ భారం తగ్గింపునకు ప్రయత్నించాలి - ఆర్టీసీపై సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి - ఉచిత ప్రయాణం చేసిన 83.42 కోట్ల మహాలక్ష్ములు**





**తెలంగాణవీణ/హైదరాబాద్,సెప్టెంబర్10:** రాష్ట్రవ్యాప్తంగా ప్రజా అవసరాలకు అనుగుణంగా నూతన బస్సుల కొనుగోలుకు రంగం సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. పెరిగిన అవసరాలు, నూతన మార్గాలను ఇందుకు ప్రతిపాదిక చేసుకోవాలని ఆయన సూచించారు. టీజీ ఆర్టీసీపై రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం సమీక్ష నిర్వహించారు. మహాలక్ష్మి పథకం మహిళలు వినియోగించుకుంటున్న తీరుపై ముఖ్యమంత్రి ఆరా తీశారు. మహాలక్ష్మి పథకం అద్భుతంగా ఉందని, ఇప్పటి వరకు 83.42 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారని, ఇందుకు సంబంధించి మహిళా ప్రయాణికులకు రూ.2,840.71 కోట్లు ఆదా అయ్యాయని మంత్రి రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఆర్టీసీలో 7,292 బస్సుల్లో మహాలక్ష్మి పథకం వర్తిస్తోందని ఆయన వివరించారు. మహాలక్ష్మి పథకం ప్రారంభమైన తర్వాత వివిధ జిల్లాల నుంచి హైదరాబాద్‌లోని ఆసుపత్రులకు వస్తున్న మహిళల సంఖ్య పెరుగుతోందని, అందుకు సంబంధించి పత్రికల్లో వచ్చిన కథనాలను ముఖ్యమంత్రికి అధికారులు పవర్‌పాయింట్ ప్రజంటేషన్ లో చూపారు. అనంతరం వివిధ బ్యాంకులు, ఉద్యోగుల భవిష్యత్ నిధి ఖాతా నుంచి వాడుకున్న నిధులు, విశ్రాంత ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలు తదితరాలకు కలిపి రూ.6,322 కోట్ల రుణాలు ఉన్నట్లు అధికారులు వివరించారు. బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాలకు చెల్లిస్తున్న వడ్డీ రేటు ఎక్కువగా ఉందని.. వడ్డీ రేట్ల తగ్గింపు, అప్పుల రీకన్‌స్ట్రక్చన్‌పై అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. సంస్థపై క్రమంగా రుణభారం తగ్గించాలని ఆయన సూచించారు. మహాలక్ష్మి పథకంతో ఆక్యుపెన్సీ రేటు పెరగడంతో పాటు ప్రభుత్వం చెల్లిస్తున్న రీయింబర్స్‌మెంట్‌తో సంస్థ లాభాల్లోకి వస్తోందని అధికారులు తెలిపారు. సమీక్షలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ముఖ్యమంత్రి కార్యదర్శులు చంద్రశేఖర్‌రెడ్డి, షానవాజ్ ఖాసీం, రవాణా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, టీజీఎస్ ఆర్టీసీ ఎండీ సజ్జనార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

---

## హైడ్రాకు ప్రత్యేకంగా పోలీసు సిబ్బంది కేటాయింపు

**తెలంగాణవీణ/హైదరాబాద్,సెప్టెంబర్10:** చెరువుల పరిరక్షణే లక్ష్యంగా ఏర్పాటైన హైడ్రాకు ప్రత్యేకంగా పోలీసు సిబ్బందిని కేటాయిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. 15 సీఐ స్థాయి, 8 మంది ఎస్ఐ స్థాయి పోలీసు అధికారులను కేటాయించింది.ఈ మేరకు డిప్యుటేషన్‌పై ఆదేశాలు ఇస్తూ డీజీపీ కార్యాలయం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం చెరువులను కబ్జా చేసిన ప్రాంతాలను హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్వయంగా పరిశీలిస్తూ కూల్చివేయిస్తున్నారు. ఈ సిబ్బంది కేటాయింపుతో ఆక్రమణల తొలగింపు చర్యలు వేగవంతం కానున్నాయి.

## తెలంగాణలో 4 మెడికల్ కాలేజీల ఏర్పాటుకు ఎన్ఎంసీ అనుమతి

**తెలంగాణవీణ/హైదరాబాద్,సెప్టెంబర్10:** తెలంగాణలో మరో నాలుగు ప్రభుత్వ వైద్య కళాశాలలకు జాతీయ వైద్య మండలి(ఎన్ఎంసీ) అనుమతి ఇచ్చింది. యాదాద్రి-భువనగిరి, మహేశ్వరం, కుత్బుల్లాపూర్, మెదక్ ప్రభుత్వ వైద్య కళాశాలలకు అనుమతులు జారీ చేసింది.రాష్ట్ర వైద్య, విద్య డైరెక్టరేట్ (డీఎంఈ)కు మంగళవారం ఎన్ఎంసీ సమాచారం ఇచ్చింది. దీంతో మరో 200 ప్రభుత్వ ఎంబీబీఎస్ సీట్లు అందు బాటులోకి వచ్చాయి. 2024-25 విద్యా సంవత్సరానికి కొత్తగా ఎనిమిది ప్రభుత్వ వైద్య కళాశాలలకు సంబంధించి రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ ఎన్ఎంసీకి ప్రతిపాదనలు పంపగా.. గత నెల ములుగు, నర్సంపేట, గద్వాల, నారాయణపేటకు అనుమతి ఇవ్వగా మరో నాలుగింటిని తిరస్కరించింది. యాదాద్రి-భువనగిరి, మహేశ్వరం, కుత్బుల్లాపూర్, మెదక్ ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రారంభానికి వీలుగా రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ వాటిలో లోపాలు సరిదిద్దింది. ప్రధానంగా ఈ నాలుగు చోట్ల 220 పడకల ఆసుపత్రులను అందుబాటులోకి తీసుకురావడం తో పాటు ఎన్ఎంసీ నిర్దేశించిన మేరకు ప్రొఫె సర్లు, అసోసియే ట్ ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లను నియమిం చింది. రెండు వారాల క్రితం మరోమారు అనుమతికి దరఖాస్తు చేయగా అన్ని అంశాలను పునఃపరిశీలించిన ఎన్ఎంసీ ఆమోదముద్ర వేసింది.

## రైతులకు వచ్చే నెల నుంచి ఆధార్ తరహా ఐడీ కార్డులు

**తెలంగాణవీణ/హైదరాబాద్,సెప్టెంబర్10:** రైతులకు ఆధార్ తరహాలో ప్రత్యేక ఐడి కార్డులు జారీ చేయాలని కేంద్రం నిర్ణయించింది. వ్యవసాయ రంగాన్ని డిజిటలైజ్ చేసే లక్ష్యంతో అక్టోబర్ నుంచి వీటిని జారీ చేయనుంది.దీనిని పైలట్ ప్రాజెక్టుగా ఇప్పటికే యూపీ, మహారాష్ట్రలో అమలు చేసింది. మరో 19 రాష్ట్రాలు కూడా ఇందుకు అంగీకరించాయని కేంద్రం వెల్లడించింది. ప్రభుత్వ స్కీమ్లు, కనీస మద్దతు ధరకు పంటల అమ్మకం, కిసాన్ క్రెడిట్ కార్డు వాడకంలో ఇది ఉపయోగపడుతుందని పేర్కొంది.

## ఎన్నికలు రాకముందే ఆ గ్రామ సర్పంచ్ ఏకగ్రీవం

**తెలంగాణవీణ/హైదరాబాద్, సెప్టెంబర్ 10:** తెలంగాణలో ఇంకా పంచాయతీ ఎన్నికల నరాగా మోగకముందే ఓ గ్రామ సర్పంచ్ ఏక్రగీవంగా ఎన్నికయ్యారు. వరంగల్ జిల్లా చెరువుకొమ్ము తండా సర్పంచ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యాడు.గ్రామంలో మూడు ఆలయాలు, బొడ్రాయి పండుగ వేళ ఇంటికి రూ.1000 ఇస్తానని దరావత్ బాలాజీ అనే వ్యక్తి ప్రతిపాదించారు. అందుకు సర్పంచ్ ఎన్నికల్లో ఎవరూ పోటీ చేయొద్దని షరతు విధించారు. దీనికి గ్రామస్తులు అంగీకరించడంతో పాటు అతడితో అగ్రిమెంట్ రాయించుకున్నారు. అనంతరం సర్పంచ్గా ఏకగ్రీవం చేస్తూ గ్రామంలో విజయోత్సవ ర్యాలీ తీశారు.

## 16న ఢిల్లీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**తెలంగాణవీణ/హైదరాబాద్, సెప్టెంబర్ 10:** ఈ నెల 16వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనకు వెళ్లనున్నారు. అదే రోజు డిప్యూటీ సీఎం భట్టి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, మంత్రులు ఉత్తమ్, శ్రీధర్ బాబు కూడా వెళ్లే అవకాశం ఉన్నట్టు పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. మంత్రివర్గ విస్తరణ, నామినేటెడ్ పోస్టుల భర్తీ, పీసీసీ కార్యవర్గ కూర్పు తదితర అంశాలపై పార్టీ అధిష్టానంతో రేవంత్ చర్చించే అవకాశం ఉంది.కేబినెట్ విస్తరణకు సంబంధించి చాలా రోజులుగా ఏఐసీసీ కసరత్తు చేస్తున్నప్పటికీ, సామాజిక సమీకర ణాల విషయంలో ఏకాభిప్రాయం కుదరకపోవడంతో వాయిదా పడుతూ వస్తున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో 16వ తేదీన మరోసారి సీఎం ఢిల్లీ వెళ్లి పార్టీ అగ్ర నాయకత్వంతో చర్చించను న్నట్లు తెలుస్తోంది. నామినేటెడ్ పోస్టులకు సంబంధించి ఇప్పటికే 27 మంది పేర్లతో ఓ జాబితా సిద్ధమైనట్లు పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి.

## ధవలేశ్వరం వద్ద గోదావరి ఉధృతి

**తెలంగాణవీణ/ధవళేశ్వరం,సెప్టెంబర్10:** తూర్పు గోదావరి జిల్లా ధవళేశ్వరం బ్యారేజీ వద్ద వరద ఉధృతి క్రమంగా పెరుగుతోంది. దీంతో అధికారులు మొదటి ప్రమాద హెచ్చరికను జారీ చేశారు. ప్రస్తుతం 11.75 అడుగుల నీటి మట్టం ఉండగా.. 10 లక్షల క్యూసెక్కుల నీటిని సముద్రంలోకి విడుదల చేస్తున్నారు. ఈ ప్రభావం కోనసీమ జిల్లాలోని లంకగ్రామాలపై తీవ్రంగా ఉండే అవకాశం ఉండటంతో అధికారులు అప్రమత్తమయ్యారు.

## దేశంలోనే తెలంగాణ యంగెస్ట్ స్టేట్


(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణకు తగినంత సహాయం అందించాలని.. దేశాన్ని ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మార్చడంలో మా వంతు బాధ్యతను నేరవేరుస్తామన్నారు. ఫిస్కల్ ఫెడరలిజాన్ని బలోపేతం చేయడంలో మీ మద్దతు కోరుతున్నామని తెలిపారు. తెలంగాణ ఎదుర్కొంటున్న సవాళ్లను అధిగమించేందుకు మీ సిఫారసులు ఉపయోగపడతాయని మేం నమ్ముతున్నామని రేవంత్ పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక అభివృద్ధికి సహాయం అందించాలని డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క 16వ ఆర్థిక సంఘాన్ని కోరారు. నేడు ప్రజా భవన్‌లో నిర్వహిస్తున్న 16వ ఫైనాన్స్ కమిషన్ సమావేశంలో భట్టి మాట్లాడుతూ.. పన్నుల నుంచి తెలంగాణకు వచ్చే ఆదాయం వాటాను 41శాతం నుంచి 50శాతానికి పెంచాలని కోరారు. రైతు భరోసా, రైతు రుణమాఫీ రాష్ట్రానికి జీవరేఖ లాంటివని.. ఈ రాష్ట్ర ప్రజలకు ఆర్థిక భరోసాలు, అధిక భద్రతను కల్పిస్తాయన్నారు. కేంద్ర పథకాలను వినియోగించుకోవాలంటే తరచూ కఠినమైన నిబంధనలు విధిస్తున్నారన్నారు. ఫలితంగా కేంద్ర ప్రాయోజిక పథకాలను పొందడంలో రాష్ట్రాలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయన్నారు. రాష్ట్రాలు తమ అవసరాలు కనుగుణంగా కేంద్ర ప్రభుత్వ పథకాలను రూపొందించడానికి స్వయం ప్రతిపత్తిని అందించాలని భట్టి కోరారు. తెలంగాణ రాష్ట్రం కీలక దశలో ఉన్నదని... వేగంగా అడుగులు వేస్తోందన్నారు. గత ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి 6.85 లక్షల కోట్లకు పైగా రుణపారంతో సతమతం అవుతున్నదన్నారు. సెస్‌లు, సర్ చార్జీల్లో రాష్ట్రాలకు వాటా ఇవ్వాలన్నారు. స్థూల పన్ను ఆదాయంలో రాష్ట్రాల వాటా తక్కువగా ఉన్నదని పేర్కొన్నారు. సంక్షేమ కార్యక్రమాలను బలోపేతం చేయడం మౌలిక సదుపాయాల కల్పన ద్వారా అంతరాలను పరిష్కరించడానికి అవకాశం ఉందన్నారు. ఇది తెలంగాణ డిమాండ్ కాదని.. అన్ని రాష్ట్రాలకు సంబంధించినదని పేర్కొన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రమని... చారిత్రిక కారణాల వల్ల అసమాన అభివృద్ధి ఇక్కడ ఉన్నదని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. తలసరి ఆదాయం ఎక్కువ ఉన్నప్పటికీ సంపద, ఆదాయం మధ్య పెద్ద అంతరం ఉందని వెల్లడించారు. ఇలాంటి అసమానతల మూలంగానే రాష్ట్ర సాధన ఉద్యమం ప్రారంభమైందన్నారు. సమానతల పరిష్కారానికి మౌలిక సదుపాయాలు, సంక్షేమ రంగంపై గణనీయంగా ఖర్చు చేయాల్సి ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు.

## తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ: హరీశ్రావు

**తెలంగాణవీణ/హైదరాబాద్, సెప్టెంబర్ 10:** భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పుకణిక మన తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ అని హరీశ్ రావు అన్నారు.చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా వారికి ఘనంగా నివాళు లర్పించారు. నాటి తెలంగాణ సాయుధ పోరాట కాలంలో ఆ యోధురాలు ప్రదర్శించిన ధైర్య సాహసాలు, చైతన్యం నేటి తరానికీ ఎంతో స్ఫూర్తి అని చెప్పారు. కేసీఆర్ ప్రభుత్వం చాకలి ఐలమ్మ త్యాగాలకు గుర్తుగా వారి జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించాలని నిర్ణయించి అమలు చేసింది. భావితరాలకు ఆ మహనీయురాలి చరిత్ర తెలువాలని పాఠ్యాంశంగా పెట్టి గౌరవించిందని ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పుకణిక.. మన తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ. నాటి తెలంగాణ సాయుధ పోరాట కాలంలో ఆ యోధురాలు ప్రదర్శించిన ధైర్య సాహసాలు, చైతన్యం నేటి తరానికీ ఎంతో స్ఫూర్తి.

## ఉప్పల్ రైల్వే స్టేషన్‌ను అప్ గ్రేడ్ చేయండి: రైల్వే మంత్రికి బండి లేఖ



**తెలంగాణవీణ/హైదరాబాద్, సెప్టెంబర్ 10:** కరీంనగర్-హసన్‌పర్తి కొత్త రైల్వే లైన్ ప్రాజెక్టు పూర్తి నివేదిక (డీపీఆర్) సిద్ధమైనందున నిర్మాణ పనులకు అనుమతి ఇవ్వాలని కేంద్ర మంత్రి బండి సంజయ్..రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను కోరారు.ఈ మేరకు ఢిల్లీలో రైల్వే మంత్రిని కలిసి బండి సంజయ్ లేఖ ఇచ్చారు. ఈ సందర్భంగా బండి సంజయ్ లేఖలో..కరీంనగర్ నుండి హసన్‌పర్తి వరకు 61.8 కి.మీల మేరకు నిర్మించే కొత్త రైల్వే లైన్‌కు రూ.1415 కోట్లు వ్యయం అవుతుంది. ఈ మేరకు డీపీఆర్ కూడా సిద్ధమైందని తెలిపారు.రైల్వే బోర్డులో ఈ అంశం పెండింగ్‌లో ఉందని, తక్షణమే ఆమోదం తెలపాలని కోరారు. కొత్త రైల్వే లైన్ నిర్మాణం పూర్తయితే కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని, కరీంనగర్-వరంగల్ మధ్య వాణిజ్య కనెక్టివిటీ పెరిగి ఆర్థిక వృద్ధికి తోడ్పడుతుందని పేర్కొన్నారు.దీంతోపాటు కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ఉప్పల్ రైల్వే స్టేషన్‌ను అప్ గ్రేడ్ చేయాలని, జమ్మికుంట స్టేషన్ వద్ద దక్షిణ్ ఎక్స్‌ప్రెస్ రైలు ఆగేలా అధికారులను ఆదేశించాలని కోరుతూ మరో లేఖ అందజేశారు. ఉప్పల్ స్టేషన్ అప్ గ్రేడ్‌లో భాగంగా ప్లాట్ ఫాం, రైల్వే స్టేషన్ భవనాన్ని ఆధునీకరించాలని, కొత్త రైల్వే సేవలను ప్రవేశపెట్టాలని కోరారు.ప్రయాణీకుల రాకపోకలకు సంబంధించిన సౌకర్యాలను మెరుగుపర్చాలని, పార్కింగ్‌ను విస్తరించాలన్నారు. అలాగే, సోలార్ ప్యానల్స్‌ను కూడా అమర్చాలని, టిక్కెట్ కౌంటర్, లగేజీ నిర్వహణ వ్యవస్థను మెరుగుపర్చాలని లేఖలో పేర్కొన్నారు. ప్రజలకు ఎంతో మేలు కలిగించే ఉప్పల్ రైల్వే స్టేషన్ ఆధునీకరణకు సంబంధించి నిధులను వెంటనే మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.

## ప్రతి కార్యకర్తను గుర్తించి గౌరవించే పార్టీ బిజెపి

**- సభ్యత్వ నమోదు ప్రారంభించిన మెదక్ ఎంపి రఘునందన్**




**తెలంగాణవీణ/వికారాబాద్,సెప్టెంబర్10:** ప్రతి కార్యకర్తను గుర్తించి గౌరవించే పార్టీ భారతీయ జనతా పార్టీ మాత్రమే అని ఆ పార్టీ మెదక్ ఎంపీ రఘునందన్ రావు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో బీజేపీ సభ్యత్వం నమోదు కార్యక్రమానికి ఎంపీ హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ... పూర్తి ప్రజాస్వామ్య బద్ధంగా పార్టీ ఎన్నికలు నిర్వహిస్తున్న ఏకైక పార్టీ కూడా బీజేపీ నే అని చెప్పుకొచ్చారు. తెలంగాణలో రానున్న రోజుల్లో అధికారం లోకి వచ్చే అవకాశాలు ఉన్న పార్టీ బీజేపీ అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అధికార పార్టీకి ఎన్ని సీట్లు వచ్చాయో బీజేపీకి కూడా అన్నే సీట్లు వచ్చాయన్నారు. వికారాబాద్ జిల్లా గురించి గతంలో ఉన్న నాయకులు అనేక మాటలు మాట్లాడారని.. అభివృద్ధి మాత్రం చేయలేదని విమర్శించారు. హైడ్రా గురించి మాట్లాడితే రేవంత్ రెడ్డికి సపోర్ట్ చేస్తుండని సన్నాయి నొక్కులు నొక్కుతుండ్రని మండిపడ్డారు. 'నేను ఎవరికీ వత్తాసు పలకను.... దేశం కోసం ధర్మం కోసం మాట్లాడతా' అని ఎంపీ స్పష్టం చేశారు. 'తెలుగు భాష గురించి అమెరికాలో మాట్లాడుతుంటాడు... ఈయనకు ఎలాగో మాట్లాడడంరాదు ... ఎవడు రాసిచ్చిండోనని చూస్తే శాంపిట్రోడో అనేటోడు రాసించిండు. దేశాన్ని పాలించిన తాతకు తెలియదు... ఇప్పుడున్న మానవుడికి ఈ దేశం గురించి తెలియదు. దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చేస్తున్న మోడీ గురించి దేశ విచ్చిన్నాన్ని కోరుకునే వారు రాసిస్తే రాహుల్ గాంధీ మాట్లాడుతుండు. రాహుల్ గాంధీకి పెళ్లయిందని ఓ పత్రిక రాస్తే దాన్ని కూడా తల్లి సోనియా గాంధీ ఖండించలే. రాహుల్‌పై తప్పుడు వార్తలతో నాతోటి ఎంపీ గురించి తప్పుడు ప్రచారం చేస్తుండని బీజేపీ నాయకుడు కేసు వేసిన పరిస్థితి' అంటూ రాహుల్ గాంధీపై విరుచుకుపడ్డారు. కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు బీజేపీ గెలిస్తే నే ఈ దేశం క్షేమంగా ఉంటుందని.. అందుకోసం ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేసి లోకల్ బాడీ ఎన్నికల్లో విజయం సాధించాలని ఎంపీ రఘునందన్ రావు పిలుపునిచ్చారు.

## భద్రాచలం వద్ద మళ్లీ పెరిగిన వరద

**- మొదటి ప్రమాద హెచ్చరిక జారీ**

**తెలంగాణవీణ/భద్రాచలం,సెప్టెంబర్10:** భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం మళ్లీ పెరుగుతున్నది. గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో ఎగువన నుంచి భారీగా వరద నీరు వచ్చి చేరుతున్నది. దీంతో సోమవారం నుంచి వరద ప్రవాహం క్రమంగా పెరుగుతూ వస్తున్నది. మంగళవారం ఉదయం 45 అడుగులు దాటింది. దీంతో అధికారులు మొదటి ప్రమాద హెచ్చరికను జారీచేశారు. ప్రస్తుతం భద్రాచలం వద్ద 9 లక్షల 46 వేల 412 క్యూసెక్కుల వరద నీరు దిగువకు విడుదలవుతోంది. వరద మరింత పెరిగే అవకాశం ఉండడంతో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు జారీచేశారు. కాగా, భారీ వర్షాలతో ప్రాజెక్టులన్నీ నిండుకుండలుగా మారాయి. దీంతో అధికారులు గేట్లు ఎత్తి వరద నీటిని దిగువకు విడుదల చేస్తుండటంతో గోదావరి వరద అంతకంతకూ పెరుగుతున్నది. ఇంద్రావతి, ప్రాణహిత నదుల నుంచి గోదావరిలోకి లక్షల క్యూసెక్కుల వరద వస్తున్నది. చర్ల మండలంలోని తాలిపేరు ప్రాజెక్టుకు ఛత్తీస్‌గఢ్? నుంచి పెద్ద ఎత్తున వరద నీరు వచ్చి చేరుతున్నది. సోమవారం నుంచి లక్షన్నర క్యూసెక్కుల నీటిని దిగువన ఉన్న గోదావరిలోకి అధికారులు విడుదల చేస్తున్నారు. కాగా, గోదావరి ప్రవాహం 48 అడుగులకు చేరితే రెండో ప్రమాద హెచ్చరికను జారీచేయనున్నారు.

## వరద నష్టంపై కేంద్రానికి మధ్యంతర నివేదిక

**తెలంగాణవీణ/న్యూఢిల్లీ,సెప్టెంబర్10:** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో ఏపీ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ భేటీ అయ్యారు. రాష్ట్రంలోని వరద పరిస్థితుల్ని ఆమెకు వివరించారు. వరద నష్టంపై మధ్యంతర నివేదికను అందజేశారు. రాష్ట్రంలో కేంద్రబృందాలు పర్యటిస్తున్నాయని తెలిపారు. వరదలపై మరో నివేదికను వారంలోగా ఇస్తామని చెప్పారు. భేటీ అనంతరం పయ్యావుల మీడియాతో మాట్లాడుతూ.. కేంద్రమంత్రి సానులకూలంగా స్పందించినట్లు తెలిపారు.

తెలంగాణ వీణ
తెలంగాణ వీణ ద్వారా జన్మదిన, వివాహ, షష్ఠిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి
8328209811

## ట్యాంక్ బండ్ హుస్సేన్ సాగర్‌లో నిమజ్జనానికి హైకోర్టు గ్రీన్ సిగ్నల్...



**తెలంగాణవీణ/హైదరాబాద్:** ట్యాంక్ బండ్ హుస్సేన్ సాగర్ లో గణేష్ విగ్రహాల నిమజ్జనానికి హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.. హుస్సేన్ సాగర్‌లో గణేష్ నిమజ్జనాలను నిషేధించాలంటూ మరోసారి హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈ మేరకు ఆ పిటిషన్‌పై మంగళవారం విచారణ చేపట్టిన ధర్మాసనం ముందు హుస్సేన్ సాగర్‌లో నిమజ్జనాలు వద్దని పిటిషనర్ తన వాదనలు వినిపించారు.గతేడాది ఇచ్చిన తీర్పునే ఈసారి కొనసాగించాలని రిక్వెస్ట్ చేశారు. అదేవిధంగా 'హైడ్రా'ను కూడా ఇందులో ప్రతివాదిగా చేర్చాలని కోరారు. పూర్తి వాదనలు విన్న ధర్మాసనం 'హైడ్రా'ను ప్రతివాదిగా చేర్చేందుకు నిరాకరించింది. చివరి నిమిషంలో కోర్టు ధిక్కరణ పిటిషన్ సరికాదని కోర్టు తప్పుబట్టింది. అదేవిధంగా ఆ పిటిషన్‌ను ధర్మాసనం తోసిపుచ్చింది.

## రాష్ట్ర స్థాయి బేస్ బాల్ పోటీలకు కల్వచర్ల విద్యార్థులు ఎంపిక



**తెలంగాణవీణ/రామగిరి:** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుచున్న 10వ తరగతి విద్యార్థి ఏ.హరిశ్చంద్రప్రసాద్, 9వ తరగతి విద్యార్థి డి.కార్తికేయ ఈనెల 1న జరిగిన జిల్లాస్థాయి జూనియర్ ఇంటర్ బేస్ బాల్ సెలక్షన్స్ లో ప్రతిభ కనబరిచి పెద్దపల్లి జిల్లా జట్టుకు ఎంపికై, ఈనెల 14 నుండి16వరకు నిర్మల్ జిల్లాలో నిర్వహించే రాష్ట్రస్థాయి జూనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ బేస్ బాల్ చాంపియన్షిప్ పోటీలో పాల్గొననున్నట్లు పాఠశాల ప్రధానాచార్యులు టి.శోభన్రావు తెలిపారు. ఈసందర్భంగా పాఠశాల అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మెన్ శ్రీమతి బొనగాని హారిక, ఫిజికల్ డైరెక్టర్ కే.సతీష్, మరియు ఉపాధ్యాయ బృందం, తోటి విద్యార్థులు ఎంపికైన విద్యార్థులను అభినందిస్తూ, ఈ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి పెద్దపల్లి జిల్లాతో పాటు, పాఠశాలకు పేరుతేవాలని ఆకాంక్షించారు.

## ఏఎల్‌పి గనిలో ప్రమాదం



**తెలంగాణవీణ/రామగిరి:** పెద్దపెల్లి జిల్లా రామగిరి పరిధి ఏఎల్ పి లో మంగళవారం రోజున మొదటి షిఫ్ట్ లో గని కార్మికుడు విద్యుత్ షాక్ కు గురయ్యాడు.గనిలో కోల్ కట్టర్ గా పనిచేసే కుంట రాజేందర్ డ్రిల్లుతో కోల్ కటింగ్ పనిచేస్తుండగా కరెంట్ షాక్ తగలడంతో హుటాహుటిన ఆ వ్యక్తిని డిస్పెన్సరీ కి జరిగింది. EL ప్రొటెక్షన్ ఫెయిల్యూర్ మూలంగానే ఈ ప్రమాదం జరిగిందని గనిలో ఇలాంటి ప్రమాదాలు తరచూ జరుగుతున్నా అధికారులు మాత్రం నిమ్మకు నిరేత్తన్నట్లు చూస్తు కార్మికుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని వారు భావిస్తున్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఐలమ్మ వర్ధంతి

**తెలంగాణవీణ/మంథని:** రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు మంథని క్యాంపు కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ పెంద్రు రమ సురేష్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసిన ఘనంగా నివాలర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐలమ్మ వీరోచిత పోరాటాలను త్యాగాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నేతలు పాల్గొన్నారు.



# తెలంగాణ మహిళా యూనివర్సిటీకి చాకలి ఐలమ్మ పేరు: సీఎం రేవంత్

**తెలంగాణవీణ/హైదరాబాద్:** హైదరాబాద్ కోఠిలోని తెలంగాణ మహిళా యూనివర్సిటీకి చాకలి ఐలమ్మ పేరు పెట్టాలని నిర్ణయించినట్టు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. చాకలి ఐలమ్మ 39 వ వర్థంతిని పురస్కరించుకుని ప్రభుత్వం రవీంద్రభారతిలో నిర్వహించిన కార్యక్రమంలో సీఎం మాట్లాడుతూ తెలంగాణలో ధీర వనిత ఐలమ్మ స్ఫూర్తిని కొనసాగిస్తామన్నారు. పోరాట యోధురాలిని స్మరిస్తూ ఐలమ్మ మనుమరాలు శ్వేతను మహిళా కమిషన్ సభ్యురాలిగా నియమించాలని నిర్ణయం తీసుకున్నట్టు సీఎం చెప్పారు. ఐలమ్మ కుటుంబ సభ్యులు ప్రభుత్వంలో భాగస్వాములుగా ఉండాలని భావిస్తున్నట్టు తెలిపారు. దొరల చేతుల్లో ఉన్న వేలాది ఎకరాలను పేదలకు చేరాలని ఐలమ్మ పోరాటం చేశారంటూ వారిని స్మరించుకున్నారు. ఐలమ్మ స్ఫూర్తితో ఇందిరా గాంధీ దేశంలో భూ సంస్కరణలు తెచ్చారని, భూమి పేదవాడి ఆత్మగౌరవం, అందుకే ఇందిరమ్మ పేదలకు లక్షల ఎకరాలను పంచిపెట్టారని అన్నారు. ధరణి ముసుగులో కొందరు పేదల భూములను కాజేయాలన్న కుట్ర చేశారని, పేదల భూములను కాపాడేందుకే ఐలమ్మ స్ఫూర్తితో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని



సీఎం అన్నారు. చాకలి ఐలమ్మ గారి జీవిత చరిత్రను నృత్య రూపకంగా ప్రదర్శించిన తెలంగాణ సంగీత నాటక అకాడమీ అధ్యక్షురాలు డాక్టర్ అలేఖ్య పుంజాల బృందాన్ని ముఖ్యమంత్రి అభినందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క , మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి దుద్దిళ్ల శ్రీధర్ బాబు , పొన్నం ప్రభాకర్ , ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# జోయెటిస్ సామర్థ్య కేంద్రాన్ని ప్రారంభించిన ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు

**తెలంగాణవీణ/హైదరాబాద్:** పశు వైద్య రంగంలో ప్రపంచ దిగ్గజం జోయెటిస్ ప్రవేశంతో లైఫ్ సైన్సెస్ రంగంలో హైదరాబాద్ కొత్త మైలు రాయిని దాటిందని ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. రాయదుర్గంలో మంగళవారం నాడు ఆయన జోయెటిస్ గ్లోబల్ సామర్థ్య కేంద్రాన్ని(జిసిసి) ప్రారంభించిన అనంతరం ప్రసంగించారు. పశువులు, పెంపుడు జంతువుల ఔషధాలు, పోషకాల ఉత్పత్తిలో జోయెటిస్ కు ప్రపంచవ్యాప్త గుర్తింపు ఉంది. ఆ సంస్థ ఇక్కడ 40 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో సామర్థ్య కేంద్రాన్ని ఏర్పాటు చేసి బిజినెస్ ఆపరేషన్స్, డేటా మేనేజ్ మెంట్, పరిశోధన, అభివృద్ధి లాంటి కార్యకలాపాలను నిర్వహిస్తుందని శ్రీధర్ బాబు వెల్లడించారు. ఇటీవల తమ అమెరికా పర్యటన సమయంలో సిఎం రేవంత్ రెడ్డి, తాను జోయెటిస్ యాజమాన్యంతో చర్యలు జరిపామని ఆయన గుర్తు చేసారు. తమ ఆహ్వానాన్ని మన్నించి అతి తక్కువ సమయంలో వారు ఇక్కడ సామర్థ్య కేంద్రాన్ని ఏర్పాటు చేయడం సంతోషం కలిగిస్తోందని మంత్రి అన్నారు. 2025 చివరి నాటికి



వందలాది మంది సాఫ్ట్ వేర్, పశువైద్య నిపుణులకు ఉద్యోగాలు అందుబాటులోకి వస్తాయని ఆయన చెప్పారు.ఈ జిసిసి ద్వారా ప్రపంచవ్యాప్తంగా ఉన్న వెటర్నరీ వైద్యులు, పెంపుడు జంతువుల యజమానులు, పశువులు, జీవాల పెంపకదారులకు ఔషధాల



సరఫరా, ఆరోగ్య నిర్వహణపై ఎప్పటికప్పుడు సూచనలు అందించే అవకాశం ఏర్పడుతుందని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో జోయెటిస్ చీఫ్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ కీత్ సార్బాగ్, జోయెటిస్ ఇండియా సామర్థ్య కేంద్రం వైస్ ప్రెసిడెంట్ అనిల్ రాఘవ్, టీజీఐఐసి సిఇఓ మధుసూదన్, తెలంగాణా లైఫ్ సైన్సెస్, ఫార్మా డైరెక్టర్ శక్తి నాగప్పన్ తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న లలిత జువెలర్స్ యజమాని

**తెలంగాణవీణ/హైదరాబాద్:**తెలంగాణ వరద బాధితులను ఆదుకోవడానికి లలిత జ్యువెలర్స్ యజమాని కిరణ్ కుమార్ తన వంతు సాయం అందించారు. మంగళవారం హైదరాబాద్ లోని సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి తెలంగాణ సీఎం సహాయ నిధికి కోటి రూపాయల చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా లలిత జ్యువెలర్స్ అధినేతను సీఎం రేవంత్ రెడ్డి అభినం దించారు.ముఖ్యమంత్రిని కలిసిన తర్వాత కిరణ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ సోమవారం రోజున ఆంధ్రప్రదేశ్ సీఎం రేలిఫ్ ఫండ్‌కు కోటి రూపాయలు ఇచ్చాను. మంగళవారం రోజునతెలంగాణ సీఎం రిలీఫ్ ఫండ్‌కు కోటి రూపాయలు ఇచ్చాను అని తెలిపారు . రెండు తెలుగు రాష్ట్రాలో వరదల వల్ల పెద్ద నష్టం జరిగింది. నేను ఇచ్చింది పెద్ద సహాయం కాదు. వరదల వల్ల నష్టపోయిన వారికి ఏపీ, తెలంగాణ ప్రభుత్వా లు చాలా చేస్తున్నాయి. అందుకే నా వంతు సాయం చేశాను. ప్రతి ఒక్కరు సాయం చేసేందుకు ముందుకు రావాలి. వ్యాపా రులు సైతం



ప్రభుత్వానికి సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నానని చెప్పారు.వరద బాధితులకు సహాయార్థం ముఖ్యమంత్రి సహాయ నిధికి పలువురు విరాళాలు అందించారు. సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి చెక్కులు అందజేశారు. మైత్రా ఎనర్జీ గ్రూప్ మేనే జింగ్ డైరెక్టర్ విక్రం కైలాస్, అక్షత్ గ్రీన్‌టెక్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ రవి కైలాస్‌లు కోటి రూపాయల విరాళం అందించారు.ప్రముఖ నిర్మాత, నటి యార్లగడ్డ సుప్రియ ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ.50 లక్షలు విరాళం అందించడం జరిగిందన్నారు . అన్నపూర్ణ స్టూడియోస్ తరఫున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి ఆ మేరకు విరాళం చెక్కును అందజేశారు.

# మేయర్‌ను కలిసిన గణేష్ ఉత్సవ సమితి

**తెలంగాణవీణ/మేడ్చల్ మల్కాజ్గిరి:** బోడుప్పల్ సెప్టెంబర్ 10ఈ రోజు భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి-బోడుప్పల్ శాఖ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ ని మరియు మేయర్ ని కలిసి బోడుప్పల్లో గణేష్ మండపాల దగ్గర ఈ 11 రోజులు కుడా గణపతి మండపాలు శుభ్రంగా ఉండేటట్లు, మండపాలు దగ్గర డ్రైనేజీ నీరు రాకుండా చూడాలని, ప్రతి మండపం దగ్గర బ్లీచింగ్ పౌడర్ చల్లాలని కోరడం జరిగింది, ఎప్పటికప్పుడు మున్సిపల్ సిబ్బందితో గణేష్ మండపాల పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచాలని కోరడం జరిగింది, మరియు మేడిపల్లి పోలీస్ స్టేషన్లో హిందూ ధర్మ రక్షణ కొరకు పనిచేస్తున్న గణేష్ ఉత్సవ నిర్వాహకులకు భద్రత కల్పించాలని, గణేష్ నిమర్జనం సజావుగా సాగేందుకు ఏర్పాట్లు చేయాలని కోరడం జరిగింది, విద్యుత్ శాఖ అధికారులను కలిసి ప్రతి గణేష్ మండపానికి నిరంతరం విద్యుత్ని అందించాలని ఎలాంటి అంతరాయం కలగకుండా చూడాలని కోరడం జరిగింది,17వ తేదీన మంగళవారం రోజున ఎన్టీఆర్ విగ్రహం వద్ద బోడుప్పల్ గణపతులకు స్వాగతం పలికేందుకు ఏర్పాటు చేయబోవు భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి-బోడుప్పల్ శాఖ వేదికకులి తమ సిబ్బందితో సహా విచ్చేసి స్వాగతం పలకవల సిందిగా కోరడం జరిగింది,ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి బోడుప్పల్ శాఖ కన్వీనర్ జడిగె సుధాకర్, కో కన్వీనర్ తుప్పత్ ఆన ంద్, కో కన్వీనర్ నూకల సాయి నరేందర్, చినిగాళ్ల వినయ్, కడకంచి కిరణ్, బజార్ కిరణ్ , దేవర కొండ వెంకటాచారి, జక్కా ప్రవీణ్‌లు పాల్గొన్నారు.

# భూమి నాది, పంట నాది... మధ్యలో నీ పెత్తనం ఏంది అంటూ పెత్తందారీ వ్యవస్థను ప్రశ్నించిన వీర వనిత చాకలి ఐలమ్మ: కార్పొరేటర్ బన్నాల

**తెలంగాణ వీణ/ఉప్పల్, సెప్టెంబర్ 10:** చిలుకనగర్ డివిజన్ కార్పొరేటర్ కార్యాలయంలో నిర్వహించిన చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి కార్యక్రమానికి కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా బన్నాల గీతా ప్రవీణ్ మాట్లాడుతూ భూమి నాది, పంట నాది... మధ్యలో నీ పెత్తనం ఏంది అంటూ ....పెత్తందారీ వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడిన వీరవనిత చాకలి ఐలమ్మ అని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో అనునిత్యం తెలంగాణ ప్రజలకు స్ఫూర్తిని నింపిన



మహనీయురాలు చాకలి ఐలమ్మ అని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు ఎద్దుల కొండల్ రెడ్డి, కోకొండ జగన్ , ముద్దం శ్రీనివాస్ యాదవ్, రామాంజనేయులు, తెలంగాణ మడేల్అయ్యా రజక సొసైటీ ఉప్పల్ అధ్యక్షులు కొల్లూరి శ్యామ్, ప్రధాన కార్యదర్శి రాజు, సాయికిరణ్, రాకేష్, శ్రీను, శేఖర్, ప్రసాద్, మల్లేష్, కనకయ్య, మల్లేష్,రాజులు పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ గౌతమ్

**తెలంగాణవీణ/మేడ్చల్ ప్రతినిధి:** వినాయ నిమజ్జన ఏర్పాట్లలో భాగంగా మంగళవారం మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లాలోని సుతారి, శామీర్ పేట్, మేడ్చేల్ పెద్ద చెరువులలో ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ గౌతమ్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ నిమజ్జన ఏర్పాట్లను సక్రమంగా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఏర్పాట్లు ఏవిధంగా జరుగుతున్నాయని ప్రత్యేక అధికారులను అడిగి తెలుసుకున్నారు. చెరువులలో లోతు ఎంతవరకు ఉందని, ఎన్ని క్రేన్లను ఏర్పాటు చేస్తున్నారని తెలుసుకున్నారు. ప్రతి చెరువుల దగ్గర తప్పని సరిగా సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా గజఈతగాళ్లను అందుబాటులో ఉంచాలన్నారు. ప్రజలు ఎంత మంది వస్తారనే అంచనాతో సరిపడా మొబైల్ టాయిలెట్లు అందుబాటులో ఉండేలా



చూడాలన్నారు. నిమజ్జనానికి వచ్చే విగ్రహాలు ఒకే చోట నిలిచిపోకుండా దగ్గరగా ఉన్న చెరువులకు మల్లించాలని సూచించారు. నిమజ్జన కార్యక్రమానికి ఎలాంటి అంతరాయం కలుగకుండా చూడాలని కలెక్టరు ప్రత్యేక అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మేడ్చెల్ మున్సిపల్ కమీషనర్ నాగిరెడ్డి, గుండ్లపోచంపల్లి మున్సిపల్ కమీషనర్ స్వామి, మేడ్చెల్ తహాసీల్దారు సునీల్, ఇరిగేషన్ ఈఈ సునిత, ఎసిపి వెంకటరెడ్డి, ఎంపిడిఓలు వసంత లక్ష్మి, మమతాబాయి, పోలీసు, ట్రాఫిక్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ ఆశయాలు సాధిద్దాం

**- యాదగిరిగుట్ట పట్టణ పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి దీకొండ వెంకటేష్**

**తెలంగాణ వీణ/యాదగిరిగుట్ట:** తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు బడుగు బలహీన వర్గాల కోసం అహర్నిశలు పోరాటం చేసిన చాకలి ఐలమ్మ ఆశయాలు సాధించేందుకు ప్రతి ఒక్కరు కంకణ బద్ధులై ముందుకు సాగాలని యాదగిరిగుట్ట పట్టణ పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి దీకొండ వెంకటేష్ అన్నారు. చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా అందరం ఘనంగా ఆమెకు నివాళులు అర్పిద్దాం అని అన్నారు ఐలమ్మ స్ఫూర్తితో ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని అన్నారు. చాకలి ఐలమ్మ ఆనాడు బడుగు బలహీన వర్గాలు పేదల కోసం ఎనలేని పోరాటం చేశారని



అన్నారు ఆమె అందించిన స్ఫూర్తి ఎంతో గొప్పదని అన్నారు ఆమె



ఆశయాలు ఆమె పోరాటం ఆమె లక్ష్యాలు నేటి సమాజంలో ఎంతో అవసరమని అన్నారు ఆమె లక్ష్యసాధనకు మనమంతా చిత్తశుద్ధితో కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని అన్నారు ప్రతి గ్రామంలో వాడవాడలా చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆమెకు ఘనంగా నివాళులు అర్పించి ఆనాడు ఆమె చేసిన పోరాటాలను స్మరించుకోవాలని పిలుపునిచ్చారు తెలంగాణ సమాజం చాకలి ఐలమ్మ లాంటి వీరులను నిత్యం స్మరించుకుంటూ ముందుకు సాగాల్సిన అవసరం ఉంది అని అన్నారు చాకలి ఐలమ్మ లాంటి పోరాట యోధులను అందించిన గొప్ప ప్రాంతం మన తెలంగాణ అని అన్నారు.

# ప్రతి క్షణం నియోజకవర్గ అభివృద్ధియే నా ఆకాంక్ష

- అధికారులు విధుల విషయంలో నిర్లక్ష్యం వహిస్తే అస్సలు సహించను
- సమన్వయంతో పని చేస్తూ పనులను పూర్తి చేయాలి..

**తెలంగాణ వీణ/హనుమకొండ ప్రతినిధి, సెప్టెంబర్ 10 :** స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరచడమే నా ధ్యేయం, నా ఆకాంక్ష అని స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మంగళవారంస్టేషన్ ఘనపూర్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ రాజ్ శాఖ అధికారులతో నియోజకవర్గ పరిధిలో చప్పట్టిన, చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే కడియం శ్రీహరి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పంచాయతీ రాజ్ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ పనులను త్వరగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. గత పాలకుల నిర్లక్ష్యం వల్ల కొన్నేళ్లుగా స్టేషన్ ఘనపూర్ మండల కేంద్రంలో రోడ్ల వైన్డింగ్, కాజ్ వేల నిర్మాణం సరిగ్గా లేకపోవడం వలన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. 150 కోట్లతో ఘనపూర్ నియోజకవర్గంలో రోడ్లను అభివృద్ధి చేయబోతున్నామని పేర్కొన్నారు. అందుకు సంబంధించి ఇప్పటికే ప్రభుత్వానికి స్పష్టమైన నివేదిక అందజేశామని వెల్లడించారు. మంజూరు వచ్చిన పనులకు వెంటనే టెండర్లు పిలిచి అగ్రిమెంట్లు చేసుకోవాలని సూచించారు. సిసిఆర్ కింద రూ.100 కోట్లతో, ఎం ఆర్ ఆర్ కింద రూ.30 కోట్లతో, ఎస్ సి పి కింద రూ.20 కోట్లతో పనులు ప్రారంభించ బోతున్నామని తెలియజేశారు. మంజూరు అయిన పనులకు టార్గెట్లు పెట్టుకొని టెండర్లు పూర్తి చేయాలని ఆదేశించారు. ఎనిమిది నెలల కాలంలో పనులు పూర్తి చేసి





ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పిస్తామని అన్నారు. వరదల కారణంగా దెబ్బతిన్న రోడ్లను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అమ్మ ఆదర్శ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల్లో జరుగుతున్న పనులను మొదటి ప్రాధాన్యతలో తీసుకొని వెంటనే పూర్తి చేయాలని తెలిపారు. నియోజకవర్గంలో త్వరలో ఏ ఈ ఈ లు వస్తారని పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తారని పేర్కొన్నారు. డి ఈ లు ఏఈ లు నియోజక వర్గంలోని అన్ని మండలాల్లో ప్రతి పని వర్క్ స్టేటస్ తో పాటు సైట్ వర్క్ ఎక్కడ జరుగుతుందో అన్ని వివరాలు తెలుసుకొని ఉండాలని అన్నారు. నియోజకవర్గంలో పెండింగ్ పనులను పూర్తి చేయాలని అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. విధుల్లో నిర్లక్ష్యం గా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. నియోజకవర్గ అభివృద్ధికి అధిక నిధుల కోసం కృషి చేస్తానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. నియోజకవర్గం అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ శాఖ అధికారులు డిఈ, ఏఈలు, వర్క్ ఇన్స్పెక్టర్లు ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన ..



**తెలంగాణవీణ/కీసర:** నాగారం మున్సిపల్ పరిధిలోని 16వ వార్డు నేతాజీనగర్ కాలనీలో చేపట్టే సీసీ రోడ్డు పనులకు మంగళవారం మున్సిపల్ ఛైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి శంకుస్థాపన చేశారు. రూ.10 లక్షల వ్యయంతో చేపట్టే పనులను ఛైర్మన్ ప్రారంభించారు. ఛైర్మన్ మాట్లా డుతూ మున్సిపల్ పరిధిలోని ప్రజలకు కావల్సిన మౌలిక వసతు లను మెరుగపర్చేందుకు తగిన చర్యలు చేపడుతున్నామన్నారు. అన్ని వార్డుల్లో సీసీ రోడ్డు, డ్రైనేజీ , మంచినీరు, వీధిదీపాలకు సౌకర్యా లకు నిధులు వెచ్చిస్తున్నామన్నారు. వైస్ ఛైర్మన్ బండారి మల్లేశ్ యాదవ్ తో పాటు కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

## తెలంగాణలో మారిన ట్రాఫిక్ పోలీసుల టోపీలు




**తెలంగాణ వీణ/ఉప్పల్:** తెలంగాణలో ట్రాఫిక్ పోలీసుల టోపీలు మార్చారు. సంబంధింత పోలీస్ డిపార్ట్మెంట్ అధికారులు మంగళవారం ఉప్పల్ ట్రాఫిక్ పోలీస్ లకు కొత్త టోపీలను అందజేశారు. దీంతో ఉప్పల్ ట్రాఫిక్ పోలీసులు కొత్త టోపీలు ధరించి విధుల్లో పోలీసులు పాల్గొన్నారు.

## యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆదాయము రూ: 9,99,013

**తెలంగాణ వీణ/యాదగిరిగుట్ట:** యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్థానం సోమవారం రోజు శ్రీస్వామి వారికి భక్తులు కానుకల వివరాల రూపంలో మంగళవారం రోజు వచ్చిన ఆదాయము రూ: 9,99,013 /- అని ఆలయ ఈఓ భాస్కర్ రావు తెలిపారు.

## సంజీవ్ నగర్‌లో ఘనంగా గణేష్ ఉత్సవాలు..



**తెలంగాణ వీణ/నాచారం:** శ్రీ వినాయక ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంజీవ్ నగర్ కాలనీలో విఘ్నేశ్వరుని పూజలు భక్తి శ్రద్ధలతో జరిగాయి..పండప ఆవరణలో చిన్నారులు కూచిపూడి నృత్య ప్రదర్శన చేసి భక్తులను అలరించారు.అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

## ఘనంగా గణేష్ ఉత్సవాలు...

**తెలంగాణ వీణ/ఉప్పల్:** ఉప్పల్ గణేష్ నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన గణనాధుడికి విశేష పూజలు నిర్వహిస్తున్నారు. నవరాత్రి వేడుకల్లో బాగంగా మంగళవారం ఉత్సవ కమిటీ సభ్యులు సత్యపాల్ రెడ్డి, కొండ్రు హనుమంతు, సంతోష్ రెడ్డి, మురళి, ప్రణయ్ యాదవ్, గణేష్, శ్రీధర్ రెడ్డి, ప్రేమ్ గౌడ్, పొట్లూరి రమేష్, వెంకటేష్, శ్రీనివాస్ గౌడ్ లు పాల్గొని బొజ్జ గణపయ్యకు పూజలు నిర్వహించారు.



# మట్టి వినాయకుడికి పూజలు చేద్దాం పర్యావరనాన్ని రక్షిద్దాం : ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

**తెలంగాణవీణ/కాప్రా:** మట్టి వినాయకులను పూజిద్దాం పర్యావరనాన్ని రక్షిద్దామని ఉప్పల్ నియోజకవర్గం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం కుషాయిగూడ పారిశ్రామికవాడలోని అన్నపూర్ణ ఎస్టేట్ లో అయ్యప్ప భక్తబృందం అధ్వర్యంలో ఏర్పాటు చేసిన మట్టి వినాయకుడికి ఏఎస్రావునగర్ డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీషాసోమశేఖర్ రెడ్డితో కలసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు మట్టి వినాయకులను ఏర్పాటు చేయాలని కోరారు. మట్టి వినాయకుడిని



ఏర్పాటు చేసిన నిర్వహకులను ఆయన అభినందించారు. అనంతరం నిర్వహకులు వెయ్యిమందికి అన్నదానం స్వామివారి తీర్ధప్రసాదాలు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, సింగిరెడ్డి సోమశేఖర్రెడ్డి, నాయకులు కాసం మహిపాల్ రెడ్డి, కొత్త అంజిరెడ్డి, నిర్వహకులు రామ్మోహన్ రావు, వి.శివప్రసాద్, రఘు, బదార్ల సాంబయ్య, అశోక్ గౌడ్, ఎస్ఆర్ శ్రీనివాస్, కెఎస్ఆర్కె.ప్రసాద్, బోస్, గంగాదర్, వరంగల్ ప్రసాద్, ఎబికె భక్త బృందంలు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డిని సన్మానించిన మర్రి నిరంజన్ రెడ్డి

**తెలంగాణ వీణ/ఇబ్రహీంపట్నం :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా నియమించిన తెలంగాణ వ్యవసాయ రైతు సంక్షేమ సంఘం కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డిని హైదరాబాదులో వారి స్వగృహంలో టిపిసిసి సభ్యులు,ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి మంగళవారం రోజు మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సన్మానించారు.ఈ సందర్భంగా మర్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కార్యకర్త స్థాయి నుండి ఎమ్మెల్యేగా,జాతీయ కిసాన్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులుగా సేవలు అందించి తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ,రైతు సంక్షేమ కమిషన్



చైర్మన్ గా నియమింపబడినందుకు జాతీయ,రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.కోదండ రెడ్డి కేసీఆర్ ప్రభుత్వం పై రైతుల పక్షాన ఏనలేని పోరాటం చేశారని గుర్తు చేశారు.పేద ప్రజల పక్షాన బడుగు బలహీన వర్గాల పక్షాన అండగా నిలిచారని అన్నారు.ఈ యొక్క కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కొమ్మిడి శ్రీనివాస్ రెడ్డి,యాచారం మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు దెంది రామిరెడ్డి,సీనియర్ నాయకులు పాండాల యాదయ్య గౌడ్,ప్రదీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తే మా ప్రధాన లక్ష్యం


### - ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి



**తెలంగాణ వీణ/తుర్కయంజాల్ :** విద్యార్థుల భవిష్యత్తే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యం అని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు.మంగళవారం రోజు ఇబ్రహీంపట్నం నియోజకవర్గం,తుర్కయాంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని తొర్రూర్ గ్రామం లో ప్రభుత్వ మండల పరిషత్,జిల్లా పరిషత్ పాఠశాలను ఇబ్రహీంపట్నం అభివృద్ధి ప్రధాత ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేసారు.పాఠశాలలోని మౌలిక వసతులు,విద్యార్థులు ఎదురుకొంటున్న సమస్యలను విద్యార్థులను, ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయుల కొరత,తరగతి గదుల నిర్మాణ విషయమై డి ఇ ఓ తో ఫోన్ లో మట్లాడారు.పాఠశాల పరిశుభ్రత,టాయిలెట్స్ విషయం పై స్థానిక మున్సిపల్ కమీషనర్ అమరేందర్ రెడ్డి కి తగు ఆదేశాలు ఇచ్చారు.అనంతరం స్థానిక ఎల్లమ్మ గుడి ప్రాంగణం లోని వినాయక మండపంలో ప్రత్యేక పూజలో పాల్గొని అన్న దాన కార్యక్రమాన్ని ప్రారంభించి,విద్యార్థులకు స్వయంగా ఎమ్మెల్యే వడ్డించారు.ఈ యొక్క కార్యక్రమం లో కౌన్సిలర్ నక్క శివలింగం గౌడ్,తొర్రూర్ గ్రామ యువకులు,ఉపాధ్యాయులు, స్థానిక నాయకులు, గ్రామస్తులు అధికారులు తధితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ యూనివర్సిటీకి వెంటనే విసినీ నియమించాలి..ఇంజనీరింగ్ కోర్సులను తీసుకురావాలి

### - రూరల్ ఎమ్మెల్యేకి పిడిఎస్ యువినతి




**తెలంగాణ వీణ/హైదారాబాద్:** తెలంగాణ విశ్వవిద్యాలయానికి నూతన వీసీ ని వెంటనే నియమించాలని యూనివర్సిటీలో ఇంజనీరింగ్ కోర్సులను ప్రవేశపెట్టాలని పి డి ఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ అన్నారు.ఈ సందర్భంగా నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి కి పి డి ఎస్ యూ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత ఏడాదిన్నర నుండి యూనివర్సిటీలో రెగ్యులర్ విసి లేకపోవడం వలన విద్యార్థుల అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, మైగ్రేషన్ కాన్వకేషన్ మరియు మెమోలు అప్లై చేసుకున్న నెలలు గడిచిన ఇవ్వడం లేదని , దీనివలన విద్యార్థులు పై చదువులను మరియు ఉద్యోగ అవకాశాలు కోల్పోతున్నారని , గర్ల్స్ అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారికి నూతనంగా మరో హాస్టల్ ను తొందరగా నిర్మించాలని,రెగ్యులర్ పోస్టులు భర్తీ చేయకపోవడం వలన యూనివర్సిటీలో బోధన కుంటుబడిపోయిందని , ఖాళీగా ఉన్న టీచింగ్ మరియు నాన్ టీచింగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, హెల్త్ సెంటర్లో ఇద్దరు ఏఎన్ఎంలతోనే కొనసాగిస్తున్నారని రోగమస్తే ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లాల్సి వస్తుందని ఇందులో సిబ్బందిని వెంటనే భర్తీ చేయాలని, తెలంగాణ విశ్వవిద్యాలయంలో ఇంజనీరింగ్ కోర్సులను ప్రవేశపెడితే జిల్లా విద్యార్థులకు మరియు పక్కన ఉన్న జిల్లా విద్యార్థులకు ఉపయోగపడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యూ నాయకులు ప్రిన్స్, దేవిక, వంశీ, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## గడీల దొరలను వణికించిన వీరనారి చిట్యాల ఐలమ్మ: రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక

**తెలంగాణ వీణ/ఇబ్రహీంపట్నం :** తొలి దశ తెలంగాణ ఉద్యమంలో గడీల దొరలను వణికించిన వీర నారి చిట్యాల (చాకలి) ఐలమ్మ అని,నేటి మహిళా సమాజానికి ఆదర్శపాయం అని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక అన్నారు.రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి సందర్భంగా కలెక్టర్ శశాంక ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్బంగా కలెక్టర్ శశాంక మాట్లాడుతూ రజాకర్ల,దొరల పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేసి,తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటి చెప్పి మహిళా లోకానికి స్ఫూర్తిగా నిలిచిన దీరవనిత ఐలమ్మ అని కొనియాడారు.ఈ యొక్క కార్యక్రమంలో ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి,తెలంగాణ బీసీ ఫ్రంట్ చైర్మన్ గొరిగె మల్లేష్ యాదవ్,రంగారెడ్డి జిల్లా రజక సంఘం నాయకులు అజయ్ కుమార్,చర్ల పటేల్ గూడా అంజయ్య,ప్రజా ప్రతినిధులు,నాయకులు,కలెక్టర్ కార్యాలయ అధికారులు,సిబ్బందిలు పాల్గొన్నారు.



## యాదగిరిగుట్టలో ఘనంగా గణేశ్ నవరాత్రి ఉత్సవాలు





**తెలంగాణ వీణ/యాదగిరిగుట్ట:** యాదగిరిగుట్టలో సన్ రైజ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణేశ్ నవరాత్రి వేడుకల సందడి కొనసాగుతోంది. గణపతి బప్పా మోరియా నామస్మరణతో ఊరూవాడా మారుమోగుతున్నాయి. అందంగా అలంకరించిన మండపాల్లో కొలువుదీరిన గణనాథులు పూజలు అందుకుంటున్నారు. బీసీ కాలనీలలో గణేష్ విగ్రహాలను ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు చేశారు. సన్ రైజ్ యూత్ సభ్యులు గ్యాదపాక రాజు,కాటబత్తిని శ్రీనివాస్ పబ్బల వెంకటేష్ మందోజు నరేష్, బొర్ర రమేష్, ఎల్లప్ప మని, మహేష్,చిన్న చందు అఖిల్, శెంకర్ పోతన మహేష్, రుద్రక్ష మహేష్ తదితరులు పాల్గొన్నారు. **యాదగిరి గుట్ట:** యాదగిరిగుట్ట లో సన్ రైజ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణేశ్ నవరాత్రి వేడుకల సందడి కొనసాగుతోంది. గణపతి బప్పా మోరియా నామస్మరణతో ఊరూవాడా మారుమోగుతున్నాయి. అందంగా అలంకరించిన మండపాల్లో కొలువుదీరిన గణనాథులు పూజలు అందుకుంటున్నారు. బీసీ కాలనీలలో గణేష్ విగ్రహాలను ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు చేశారు. సన్ రైజ్ యూత్ సభ్యులు గ్యాదపాక రాజు,కాటబత్తిని శ్రీనివాస్ పబ్బల వెంకటేష్ మందోజు నరేష్, బొర్ర రమేష్, ఎల్లప్ప మని, మహేష్,చిన్న చందు అఖిల్, శెంకర్ పోతన మహేష్, రుద్రక్ష మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు మరమ్మతులు చేయిస్తున్న కార్పొరేటర్ రాజ్యలక్ష్మి





**తెలంగాణ వీణ/మల్కాజిగిరి:** వినాయక్ నగర్ డివిజన్ పరిధిలోని కాకతీయ నగర్ మైన్ రోడ్డు గుంతలు , గుంతలుగా ఉండడంతో స్థానిక ప్రజలు కార్పొరేటర్ దృష్టికి తీసుకురావడంతో స్పందించిన కార్పొరేటర్ వినాయక నిమజ్జనం సందర్భంగా మంగళవారం విగ్రహాలకు, భక్తులకు ఎలాంటి ఇబ్బందీ కలగకుండా ఉండాలని అధికారులతో మాట్లాడి Ae సత్య లక్ష్మి, తో మాట్లాడి రోడ్డు మరమ్మతులు చేయిస్తున్నట్లు కార్పొరేటర్ రాజ్యలక్ష్మి తెలిపారు .ఈ సందర్భముగా ఇక్కడకు వచ్చిన కాలనీవాసులతో ఈ రోడ్డు పండుగ అయిన వెంటనే పనులు మొదలు పెట్టుస్తానని వారికి హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు ఓం ప్రకాష్, మంగేశ్ ,సాయి సురేష్, శ్రీకాంత్,గోపాల్, జగదీష చారి, శంకర చారీ, మహేష్, రాజేష్, మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మకు ఘన నివాళులు

### - గౌతంనగర్ కార్పొరేటర్ మేకుల సునీత రాము యాదవ్



**తెలంగాణ వీణ/మల్కాజిగిరి:** తెలంగాణ ఉద్యమకారిణి వీరవనిత చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా మంగళవారం ఇందిరా నెహ్రూ నగర్ లో రజక సంఘం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్పొరేటర్ మాట్లాడుతూ భూ పోరాటానికి నాంది పలికిన ఐలమ్మ ఎందరికో ఆదర్శంగా నిలిచారన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సిద్ధించిన తర్వాత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చొరవతో తెలంగాణ పాఠశాల విద్యలో ఆమె జీవితాన్ని పాఠ్యాంశంగా చేర్చారన్నారు. కార్యక్రమంలో రాము యాదవ్, రజక సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## దళిత జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర చైతన్య సభ కరపత్రం ఆవిష్కరణ

### - ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**తెలంగాణ వీణ/మల్కాజ్గిరి:** దళిత జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర చైతన్య సభ సెప్టెంబర్ 27 న రవీంద్రభారతిలో జరగనుందని, దళిత జర్నలిస్టుల పోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండారి రాజు తెలిపారు. మంగళవారం దానికి సంబంధించిన కరపత్రాన్ని క్యాంప్ కార్యాలయంలో మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు.దళిత జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండారి రాజు, గ్రేటర్ కార్యదర్శి మీసాల ఎల్లేష్, శ్రీశైలం, మహారాయుడు,ప్రవీణ్ తదితరులున్నారు.

## చాకలి ఐలమ్మ వర్ధంతి: నివాళి కార్పొరేటర్ రాజ్యలక్ష్మి

**తెలంగాణ వీణ/మల్కాజ్గిరి:** చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి సందర్భముగా మంగళవారం కృపా కాంప్లెక్స్ వద్ద జైశ్రీరామ్ కిరణ్ ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ చిత్రపటానికి కార్పొరేటర్ రాజ్యలక్ష్మి పూలమాలవేసి నివాళులర్పించారు.వినాయకనగర్ బీజేపీ కార్యకర్తలు ఓం ప్రకాష్, మంగేష్, శ్రీకాంత్ యాదవ్, గోపాల్, పునీత్ పాల్గొన్నారు.



## వినాయకుడికి విశేష పూజలు...



**తెలంగాణవీణ/కీసర:** వినాయక ఉత్సవాల్లో బాగంగా కీసర మండలం చీర్యాల గ్రామపంచాయితీ పరిధిలోని సాయినగర్ కాలనీ సర్వే నెంబరు 65లోని వినాయక మండపంలో కొలువుతీరిన గణనాధుడికి కాలనీవాసులు విశేష పూజలు నిర్వహిస్తున్నారు. క్షత్రియ యూత్ ఆసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతి యేట కాలనీలో వినాయక నవరాత్రి ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు.

## తార్నాకలో వెంకన్న కాలేజ్ గణేష్ లడ్డు వేలం పాట 60116..





**తెలంగాణ వీణ/తార్నాక:** వినాయక ఉత్సవాల్లో భాగంగా తార్నాకలోని కె వెంకన్న జూనియర్ కళాశాలలో ప్రతిష్టించిన గణనాధుని వద్ద పెట్టిన లడ్డు వేలం పాట ఉత్సాహంగా సాగించి. అదే కళాశాలకు చెందిన ఓ విద్యార్థి తండ్రి కె. రామిరెడ్డి రూ 60,116 లకు వేలం పాట ద్వార సొంత చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ మోతే శ్రీలతశోభన్రెడ్డి, కళాశాల చైర్మెన్ వెంకన్న, వైస్ చైర్మెన్ బిక్షపతి, ప్రిన్సిపాల్ కోరె రాంబాబు, వైస్ ప్రిన్సిపాల్ కే రాజేష్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం గణనాధుడు నిమజ్జనానికి తరలి వెళ్లాడు.విద్యార్థులు నృత్యాలు చేస్తూ సందడి చేశారు.

## సీసీ రోడ్డు పనులు పరిశీలన: కార్పొరేటర్ శ్రావణ్ కుమార్



**తెలంగాణ వీణ/మల్కాజ్గిరి:** జరుగుతున్న అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రావణ్ కుమార్ తెలిపారు. మంగళవారం మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని ఆర్కే నగర్ లో 28 లక్షల వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను అధికారులు కలిసి కార్పొరేటర్ పరిశీలించారు. సందర్భంగా కార్పొరేటర్ శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ శానిటైజెషన్ పని తీరు గురించి కాలనీ వాసులను అడిగి తెలుసుకోవడం జరిగింద ని ,.రెగ్యులర్గా కనీసం 3 రోజుకొకసారి రోడ్లు ఊడవాలని సిబ్బందికి సూచించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమం లో శివానంద్, జయంతి, వసంత, అధికారులు సందీప్ డి. ఈ మహేష్, వర్క్ ఇన్స్పెక్టర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

### గణేష్ మండపాని సందర్శించిన కార్పొరేటర్ దంపతులు సునీత శేఖర్ యాదవ్

**తెలంగాణ వీణ/మల్కాజ్గిరి:** మతాలకు అతీతంగా గణేష్ పూజ కార్యక్రమంలో మైనార్టీ సోదరులు పాల్గొన్నారని మౌలాలి డివిజన్ కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ తెలిపారు. మంగళవారం మౌలాలి కమాన్ వద్ద సోనీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపాన్ని కార్పొరేటర్ దంపతులు సున్నిత శేఖర్ యాదవులు సందర్శించారు . అనంతరం గణేశునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో నేతలు గున్నాల చంద్రశేఖ ర్ యాదవ్, శివా గౌడ్, విజయ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



# ఓ.యు.లో ఘనంగా చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి సభ విజయవంతం



**తెలంగాణ వీణ/ఓయూ:** ఉస్మానియా యూనివర్సిటీ వేదికగా తెలంగాణ విద్యార్థి ఉద్యమకారుల వేదిక టీవీ యు వి ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ వర్ధంతిని ఘనంగా నిర్వహించి నివాళులు అర్పించడం జరిగింది. టీవీయువి అధ్యక్షులు కంచర్ల బద్రి అధ్యక్షతన జరిగిన ఈ సభకు ఆర్ట్స్ కాలేజ్ వైస్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ బినవేని రామయ్య షెఫర్డ్ ప్రొఫెసర్ కొండా నాగేశ్వరరావు ప్రొఫెసర్ ఆమంచి నాగేశ్వరరావు మరియు రజక సంఘాల సమన్వయ కమిటీ చైర్మన్ బసవరాజు శంకర్ ఓయూ జేఏసీ డాక్టర్ నలగంటి శరత్ కుమార్ డాక్టర్ కేటూరి వెంకటేష్ డాక్టర్ దుర్గం భాస్కర్ డాక్టర్ డాక్టర్ ఎల్చాల దత్తాత్రేయ తదితరులు హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ తెలంగాణ పోరాటానికి స్ఫూర్తినిచ్చినసకలజనులు , సబండ కులాలు తెలంగాణ తల్లిగా ఆరాధిస్తున్న చాకలి ఐలమ్మ విగ్రహాన్ని సచివాలయంలో ప్రతిష్టించాలి అంటూ అభిప్రాయపడ్డారు అలాగే ఐలమ్మ విగ్రహాన్ని ట్యాంక్ బండ్పై ప్రతిష్టించడంతోపాటు ఆమె చరిత్రను పాఠ్యపుస్తకాల్లో సైతం ప్రవేశపెట్టాలని ఆమె పుట్టి పెరిగిన సొంత జిల్లా జనగామాకు ఐలమ్మ పేరును పెట్టాలంటూ ప్రతిపాదించారు. సిఎం రేవంత్ రెడ్డి మొన్న సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహానికి భూమి పూజ నిర్వహించిన సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ డిసెంబర్ 9 తారీఖున తెలంగాణ తల్లి విగ్రహాన్ని సచివాలయంలో ఆవిష్కరిస్తామని చెప్పడం జరిగింది. గత ప్రభుత్వం తెలంగాణ తల్లి విగ్రహంలోదొరల గడీల ఆనవాళ్లు ఉండేలా పెట్టిందని, కానీ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనను తెలంగాణ తల్లి విగ్రహం ప్రతిబింబిస్తుంది, తెలంగాణ తల్లి విగ్రహ నమూనాలో దర్పం ఉండాలి అంటూ ప్రస్తావించారు. అయితే సీఎం గారి ప్రతి మాట, ప్రతి అక్షరం లో తెలంగాణ తల్లి అంటే కేవలం ఒక రాతి బొమ్మ కాదు , అమ్మ అనేటువంటి భావన గోచరిస్తుంది. గతంలో కేసీఆర్ ఊరు పేరు లేని, పోరాటం త్యాగం లేని, దొరసాని బొమ్మను తీసుకువచ్చి తెలంగాణకు తల్లి అని భ్రమల్లోకి నెట్టివేశాడు.ఇప్పుడు రేవంత్ రెడ్డి తెలంగాణ తల్లి విగ్రహంలో ఒక నిజమైన తెలంగాణ తల్లి ఆనవాళ్లను ఉండేలాగా అంటే ఒక బొమ్మకు బదులు మరొక బొమ్మను తేవడం కాకుండా, ఈ తెలంగాణ గడ్డమీద రక్త మాంసాలతో నడియాడిన చరిత్ర ఒక సజీవ దృశ్యం చాకలి ఐలమ్మ రూపంలో ఉంది. ఆమె పోరాటం ఉంది. వెలకట్టలేని త్యాగం ఉంది. తెలంగాణ భూమి పుత్రుల పట్ల అమితమైన అమ్మ ప్రేమ ఉంది. ఒక పీడిత కులంలో పుట్టి, ఆత్మగౌరవం కోసం తన ప్రాణాలను, కుటుంబాన్ని సైతం పణంగా పెట్టి, దొర గడీలకు వ్యతిరేకంగా బరి గీసి కొట్లాడిన పోరాటం ఐలమ్మది. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికైనా, మలిదశ తెలంగాణమట్టి బిడ్డల పోరాటానికైనా స్ఫూర్తి ఐలమ్మది కాబట్టి కేసిఆర్ తెచ్చిన బొమ్మని తెలంగాణకు అమ్మను చేయాలనుకుంటే కెసిఆర్ దొరతత్వానికి, కాంగ్రెస్ అంటున్న ప్రజా పాలనకు తేడా ఏమీ ఉండదు అని పేర్కొన్నారు. బిసి బీసీ ఉద్యమ నాయకులు సంజయ్ కుమార్ రజక సంఘాల నాయకులు కోట్ల శ్రీనివాస్ బర్లపాటి జయరాం కొన్ని సంపత్ కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు నెమలి అనిల్ ఐలమ్మ మనవరాలు అంజలి రాధిక బాలాపూర్ బాలరాజు గంపల శ్రీనివాస్,నాయకులు నాగేశ్వరరావు, సుమంత్, తాల్ల అజయ్, ఉదయ్, వంశీ, రంజిత్, లావణయలు పాల్గొన్నారు.

## నాచారం డివిజన్లో పలు వినాయక మండపాలను దర్శించిన మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్



**తెలంగాణ వీణ/నాచారం:** నాచారం రాఘవేంద్ర నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఫేస్ 3వారి వారి అధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేశుని మండపానికి కాలనీ అధ్యక్షుడు పోతగాని గోపాల్ గౌడ్ ఆహ్వాన మేరకు మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ విచ్చేసి శ్రీ గణనాధునికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగినది. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్,మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ దేవస్థానం బాలచందర్, గోనె శ్రీకాంత్, డివిజన్ నాయకులు వై సత్యనారాయణ,చంద్రమౌళి, రాజిరెడ్డి, మోహన్ రెడ్డి,నవీన్ గౌడ్, గోపి, కాటిపెల్లి రవీందర్ రెడ్డి,వెంకటేష్, చిల్ల అశోక్,మురళి,యోగేశ్వర్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్,కాలనీవాసులు ఎండి అన్వర్,బాల్రాజ్,హైదర్,శ్రీధర్ బాబు గారు, మరియు గణేష్ ఉత్సవకమిటీ సభ్యులు పాల్గొనడం జరిగినది.

## ఈత వనం కోసం ప్రభుత్వం గౌడన్నలకు భూములివ్వాలి

### - గౌడ సంఘం ఉపాధ్యక్షులు యాదగిరి గౌడ్

**తెలంగాణ వీణ/హైదారాబాద్:** నిజామాబాద్ రూరల్ మండలం లోని ధర్మారం ఎం. గ్రామంలో పంజాల గౌడ సంఘం ఎన్నికలు నిర్వహించారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులుగా పంజా ల శ్రీనివాస్ గౌడ్.అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్.ఉపాధ్యక్షులు గ పంజాల యాదగిరి గౌడ్ లు ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా యాదగిరి గౌడ్ మాట్లాడుతూ తమ గ్రామంలో ఎంతో మంది గౌడ కులస్థులు ఈత వనం పెంచడానికి శ్రద్ధ చూపుతున్నా,ప్రభుత్వం ఈత వనం పెంచడానికి భూమి ఇవ్వాలని, కమ్యూనిటీ హాలు కొరకు నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.కోశాధికారిగా పంజా ల సాయిబాబా గౌడ్.కోశాధికారి గా పంజా ల సాయిబాబాగౌడ్. ప్రధాన కార్యదర్శిగా కే.యాదగిరి గౌడ్.చిన్న.సభ్యులు కృష్ణా గౌడ్.నితిన్ గౌడ్.చంద్ర గౌడ్.దేవమ్మ కళావతి.యాదమ్మ రమాదేవి.లు ఎన్నికయ్యారు.

## తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ: ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**తెలంగాణవీణ/కాప్రా:** తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఇసీఐఎల్ చౌరస్తాలోని ఐలమ్మ కాంస్య విగ్రహానికి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ లు పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విస్నూర్ దేశ్ముఖ్ ఆగడాలను ఎదురిస్తూ రైతాంగ సాయుధ పోరాటానికి నడుంబిగించిందన్నారు. రజాకార్ల గుండెల్లో దడ పుట్టించిన ఐలమ్మ సాయుధ పోరాటం చేస్తూనే ఉద్యమకారులకు అన్నం పెట్టిన అమ్మగా ఉద్యమకారుల హృదయాల్లో నిలిచిందన్నారు. ఐలమ్మ చేసిన అప్పటి ఉద్యమమే మలి దశ తెలంగాణ ఉద్యమానికి నాంది పలికింది అన్నారు. భూమి కోసం,భుక్తి కోసం,దోపిడీ,పీడన నుంచి విముక్తి కోసం జరిగిన ఆనాటి సాయుధ రైతాంగ పోరాటంలో దొరల గడీలను చాకలి ఐలమ్మ గడగడలాడించిందని అన్నారు. భావితరాలకు ఆ మహనీయురాలి చరిత్ర తెలువాలని పాఠ్యాంశంగా పెట్టి గౌరవించిందన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ శిరీష సోమ శేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు గారు, పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి, పార్టీ నాయకులు ,కార్యకర్తలు రజక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## న్యూ భవాని నగర్ గణపతి పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఈటెల

**తెలంగాణ వీణ/నాచారం:** మల్లాపూర్లోని న్యూ భవాని నగర్ లో కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్టించబడిన వినాయకుని మండపం వద్ద మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి, ఉప్పల అసెంబ్లీ కన్వీనర్ బాలచందర్,న్యూ భవాని నగర్ కాలనీ అధ్యక్షుడు కోదండ ధర్మారెడ్డి, జనరల్ సెక్రెటరీ ఎండి ఇస్మాయిల్, బిజెపి డివిజన్ ప్రధాన కార్యదర్శి ముత్యంరెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, రవీంద్ర సాగర్, శైలేష్ రెడ్డి, దొడ్డి యాదగిరి, కేశవరం యాదగిరి, నిర్మల, కాలనీవాసులు గిరి, ఆంజనేయులు, రామకృష్ణారెడ్డి, జానకిరామ్, పన్నాల సత్యనారాయణ, శ్రీనివాస్ రెడ్డితదితరులు పాలుగోన్నారు.



6TV తెలుగు
తెలంగాణ వీణ
For Advertisements
8328209811
Flat No 204,
Mythri Appartments,
Opp BSNL Office, ECIL





# న్యూజిలాండ్‌తో చారిత్రాత్మక టెస్టు మ్యాచ్‌కు అడ్డంకులు

**- అఫ్గనిస్తాన్ క్రికెట్ బోర్డు తీవ్ర అసంతృప్తి**



న్యూజిలాండ్‌తో తమ చారిత్రాత్మక టెస్టు మ్యాచ్‌కు అడ్డంకులు ఎదురైన నేపథ్యంలో అఫ్గనిస్తాన్ క్రికెట్ బోర్డు(ఏసీబీ) అధికారులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. నోయిడా స్టేడియంలో పరిస్థితి చాలా దారుణంగా ఉందని.. కనీస వసతులు కూడా లేవంటూ పెదవి విరిచారు. ఇలాంటి చోట ఇంకోసారి అడుగు కూడా పెట్టబోమంటూ ఘాటు విమర్శలు చేశారు. తటస్థ వేదికలపై కాగా తమ దేశంలో అంతర్జాతీయ మ్యాచ్‌లు నిర్వహించే పరిస్థితి లేదు కాబట్టి తాము ఆడే మ్యాచ్‌లను తటస్థ వేదికలపై ఆడుతోంది అఫ్గన్ జట్టు. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ లేదంటే భారత్ వేదికగా ప్రత్యర్థి జట్లకు ఆతిథ్యం ఇస్తోంది. ఇందులో భాగంగా గతంలో గ్రేటర్ నోయిడాలోని షాహిద్ విజయ్ పాతిక్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌ను హోం గ్రౌండ్‌గా చేసుకుని పలు మ్యాచ్‌లు ఆడింది అఫ్గన్ జట్టు. ఈ క్రమంలో న్యూజిలాండ్ వంటి పటిష్ట జట్టుతో తొలిసారి టెస్టు ఆడేందుకు సిద్ధమైన మరోసారి నోయిడాకు విచ్చేసింది. అయితే, సోమవారం(సెప్టెంబరు 9) మొదలుకావాల్సిన అఫ్గన్- కివీస్ మ్యాచ్‌కు ప్రతికూల పరిస్థితులు అడ్డుపడ్డాయి. ఫలితంగా ఇరుజట్ల మధ్య మొదలుకావాల్సిన ఏకైక టెస్టు తొలి రోజు ఆట పూర్తిగా రద్దయ్యింది. నిజానికి సోమవారం ఏమాత్రం వర్షం కురవనేలేదు. కానీ కొన్నిరోజుల పాటు కురిసిన కుండపోత వర్షాల వల్ల నోయిడా స్పోర్ట్స్ కాంప్లెక్స్ మైదానం చిత్తడిగా మారింది. మ్యాచ్ ఆడేందుకు గ్రౌండ్ ఏమాత్రం అనుకూలంగా లేదు. దీంతో ఆటగాళ్లు మైదానంలో దిగే అవకాశమే లేకపోవడంతో పలుమార్లు స్టేడియాన్ని పరిశీలించిన ఫీల్డు అంపైర్లు కుమార ధర్మసేన, షర్ఫుద్దౌలా చేసేదేమి లేక తొలిరోజు ఆటను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. ఆధునిక డ్రైనేజీ వ్యవస్థ ఏదీ ఇక్కడ లేకపోవడంతో మైదానం తడారిపోయేందుకు ఎండకాయాల్సిందే! కాబట్టి.. దీని కారణంగా మ్యాచ్‌పై ఎన్నిరోజులు ప్రభావం పడుతుందో స్పష్టంగా చెప్పడం కష్టం. ఈ నేపథ్యంలో అఫ్గన్ బోర్డు అధికారులు తమ అసంతృప్తిని వెళ్లగక్కారు. ''ఇక్కడి పరిస్థితి చెత్తగా ఉంది. ఇంకోసారి ఇక్కడకు రాకూడదని నిశ్చయించుకున్నాం. ఇక్కడ కనీస వసతులు లేవు. మా ఆటగాళ్లు కూడా నిరాశకు లోనయ్యారు. నిజానికి.. గతంలో మేము ఇక్కడకు వచ్చినపుడు కూడా పరిస్థితి ఇలాగే ఉంది. అందుకే ముందుగానే సంబంధిత అధికారులతో మాట్లాడాము. మాకు ఎలాంటి ఇబ్బంది కలగబోదని స్టేడియం వాళ్లు హామీ ఇచ్చారు. కానీ ఇక్కడ పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. గతంలో కంటే ఏమాత్రం అభివృద్ధి చెందలేదు'' అని అసహనం వ్యక్తం చేశారు. కాగా ఈ మ్యాచ్ షెడ్యూల్ ఖరారు కాగానే.. అఫ్గనిస్తాన్ కెప్టెన్ హష్మతుల్లా షాహిది బీసీసీఐ, ఏసీబీని ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశాడు. భారత్ తమకు సొంతగడ్డ లాంటిదని.. ఇక్కడ తాము ఆడబోయే మ్యాచ్‌కు మంచి వేదికను ఏర్పాటు చేయాలని కోరాడు. అయితే, పరిస్థితి మాత్రం ఇందుకు భిన్నంగా ఉండటంతో అతడు కూడా నిరాశకు లోనైనట్లు తెలుస్తోంది. కాగా 2017లో టెస్టు హోదా పొందిన అఫ్గనిస్తాన్ ఇప్పటి వరకు తొమ్మిది మ్యాచ్‌లు ఆడి మూడింట గెలిచి.. ఆరింట ఓడిపోయింది. ఇక న్యూజిలాండ్‌తో అఫ్గన్ ఆడుతున్న తొలి టెస్టు ఇదే!



# జట్టు కూర్పుపై ముంబై యాజమాన్యం దృష్టి

ఐపీఎల్ 18వ సీజన్ కోసం అన్ని టీమ్స్ రూపురేఖలు మారిపోబోతోనున్నాయి. ఏడాది చివర్లో జరగనున్న మెగా వేలం కోసం ఫ్రాంచైజీలు రెడీ అవుతున్నాయి. గత సీజన్ ముంబై ఇండియన్స్ గా పీడకలగా మిగిలింది. ఐపీఎల్ లో మోస్ట్ సక్సెస్ ఫుల్ గా పేరున్న ముంబై ఎన్నడూ లేని విధంగా చెత్త ప్రదర్శనతో పాయింట్ల పట్టికలో అట్టడుగు స్థానంలో నిలిచింది. దీంతో ఈ సారి జట్టు కూర్పుపై పూర్తిస్థాయిలో ముంబై యాజమాన్యం దృష్టి పెట్టింది. పలువురు స్టార్ ప్లేయర్స్ ను వేలంలోకి వదిలేయడం ఖాయమైంది. అదే సమయంలో కొత్తగా యువ ఓపెనర్లపై ఫోకస్ పెట్టినట్టు సమాచారం. రోహిత్ శర్మ ముంబైకి గుడ్ బై చెబుతాడన్న వార్తల నేపథ్యంలో ముంబై ఓపెనింగ్ కాంబినేషన్ ను స్ట్రాంగ్ చేయాలని డిసైడయింది. దీని కోసం రోహిత్ స్థానంలో ధాటిగా ఆడే ఓపెనర్లపై కన్నేసింది. వేలంలో సన్ రైజర్స్ హైదరాబాద్ ప్లేయర్ అభిషేక్ శర్మ కోసం ముంబై ప్రయత్నించే ఛాన్సుంది. గత సీజన్ లో అభిషేక్ 204 స్ట్రైక్ రేట్ తో 484 పరుగులతో అదరగొట్టాడు. ట్రేడింగ్ ద్వారా ఈ యువ ఓపెనర్ ను తీసుకోవాలని అనుకుంటోంది. అలాగే లక్నో కెప్టెన్ కెఎల్ రాహుల్ వేలంలోకి రావడం ఖాయమని వార్తలు వినిపిస్తుండడంతో అతని కోసం బిడ్ వేసే ఛాన్సుంది. హార్థిక్ పాండ్యాకు రాహుల్ తో మంచి రిలేషన్ ఉండడంతో అతన్ని తీసుకునే అవకాశాలున్నాయి. ఇక కోల్ కతాకు ఆడుతున్న ఫిల్ సాల్ట్ పై కూడా ముంబై కన్నేసినట్టు సమాచారం. గత సీజన్ లో 182 స్ట్రైక్ రేట్ తో 435 రన్స్ చేసిన సాల్ట్ ను కూడా ముంబై వేలంలో తీసుకునే ఛాన్సుంది.

# ఇండియా -ఏ కెప్టెన్‌గా మయాంక్ అగర్వాల్..



ప్రస్తుతం జరుగుతున్న దులీప్ ట్రోఫీ 2024 రెండో రౌండ్ సెప్టెంబర్ 12 నుంచి ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో జట్లలలో సెలక్షన్ కమిటీ మార్పులు చేసింది. తొలి రౌండ్‌లో భారత్ %ూ% జట్టుకు కెప్టెన్ గా వ్యవహరించిన శుభ్‌మన్ గిల్, అతని జట్టులోని కేఎల్ రాహుల్, ధ్రువ్ జురెల్, కుల్దీప్ యాదవ్, ఆకాశ్ దీప్ రెండో రౌండ్‌లో పాల్గొనరు. నిజానికి ఈ ఆటగాళ్లందరూ బంగ్లాదేశ్‌తో జరిగే సిరీస్‌కు భారత జట్టులో ఎంపికయ్యారు. ఇకపోతే., గిల్ గైర్హాజరీతో భారత్-%ూ% జట్టుకు మయాంక్ అగర్వాల్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. గిల్ స్థానంలో రైల్వేస్‌కు చెందిన ప్రథమ్ సింగ్, రాహుల్ స్థానంలో విదర్భకు చెందిన అక్షయ్ వాడ్కర్, జురెల్ స్థానంలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఎస్‌కే రషీద్ లను సెలక్టర్లు చేర్చారు. అలాగే కుల్దీప్ స్థానంలో ముంబైకి చెందిన లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్ షమ్స్ ములానీని జట్టులోకి తీసుకోగా.., ఆకాశ్‌దీప్ స్థానంలో ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఆకిబ్ ఖాన్‌ను జట్టులోకి తీసుకున్నారు. ఇండియా -%దీ% జట్టు నుంచి తొలి రౌండ్‌లో ఆడిన యశస్వి జైస్వాల్, రిషబ్ పంత్‌ల స్థానంలో సుయాష్ ప్రభుదేశాయ్, రింకూ సింగ్‌లు చోటు దక్కించుకున్నారు. అలాగే బంగ్లాదేశ్‌తో సిరీస్‌కు ఎంపికైన యశ్ దయాల్, సర్ఫరాజ్ ఖాన్‌లు దులీప్ ట్రోఫీ రెండో రౌండ్ మ్యాచ్‌కు కూడా అందుబాటులో ఉంటారు. వీరితో పాటు మధ్యప్రదేశ్‌కు చెందిన హిమాన్షు మంత్రిని ఇండియా-%దీ% జట్టులోకి చేర్చారు. ఈ మార్పులతో జట్ల వివరాలను ఒకసారి చూస్తే..ఇండియా -ఏ : మయాంక్ అగర్వాల్ (కెప్టెన్), ర్యాన్ పరాగ్ , తిలక్ వర్మ , శివమ్ దూబే, తనుష్ కోటియన్, ప్రసిద్ధ్ కృష్ణ, ఖలీల్ అహ్మద్, అవేష్ ఖాన్, కుమార్ కుషాగ్రా, శాశ్వత్ రావత్, ప్రథమ్ సింగ్, అక్షయ్ వాడ్కర్, ఎస్కే రషీద్, షమ్స్ ములానీ, ఆకీబ్ గని.ఇండియా : అభిమన్యు ఈశ్వరన్ (కెప్టెన్), సర్ఫరాజ్ ఖాన్, ముషీర్ ఖాన్, నితీష్ కుమార్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్, నవదీప్ సైనీ, ముఖేష్ కుమార్, రాహుల్ చాహర్, ఆర్ సాయి కిషోర్, మోహిత్ అవస్థి, ఎన్ జగదీశన్ (వికెట్ కీపర్), సుయ్యాష్ ప్రభుదేశాయ్, రింకు సింగ్, హిమాన్షు మంత్రి (వికెట్ కీపర్).ఇది ఇలా ఉండగా భారత్-%ణ%లో అక్షర్ పటేల్ స్థానంలో నిశాంత్ సింధు ఆడనున్నాడు. తుషార్ దేశ్‌పాండే గాయం కారణంగా రెండో రౌండ్‌కు దూరమయ్యాడు. అతని స్థానంలో విద్వాత్ కవరప్పను చేర్చారు. ఆసక్తికరంగా, ఇండియా-%జ% లో ఎలాంటి మార్పు లేదు. ఈ మార్పులతో ఇండియా-సి, ఇండియా-డి జట్లు ఇలా ఉండనున్నాయి.ఇండియా %జ% : రుతురాజ్ గైక్వాడ్ (కెప్టెన్), సాయి సుదర్శన్, రజత్ పాటిదార్, అభిషేక్ పోరెల్ (వికెట్ కీపర్), బాబా ఇందర్‌జీత్, హృతిక్ షొకీన్, మానవ్ సుతార్, గౌరవ్ యాదవ్, విశాక్ విజయ్‌కుమార్, అన్షుల్ ఖాంబోజ్, హిమాన్షు చౌహాన్, మయాంక్ మార్కండే (మయాంక్ మార్కండే), సందీప్ వారియర్.ఇండియా : శ్రేయాస్ అయ్యర్ (కెప్టెన్), అథర్వ తైడే, యష్ దూబే, దేవదత్ పడిక్కల్, రికీ భుయ్, సరాంశ్ జైన్, అర్ష్‌దీప్ సింగ్, ఆదిత్య థాకరే, హర్షిత్ రాణా, ఆకాష్ సేన్‌గుప్తా, కెఎస్ భరత్ (వికెట్ కీపర్), సౌరభ్ కుమార్, సంజూ శామ్‌సన్, నిశాంత్ సింధు, విద్వాత్ కవరప్ప.

# ప్రచంచ రికార్డ్ సృష్టించిన ఇంగ్లాండ్..

**- 275 పరుగుల తేడాతో ఐర్లాండ్ పై విజయం**



బెల్‌ఫాస్ట్‌లో సోమవారం జరిగిన రెండో వన్డేలో ఇంగ్లండ్ మహిళా క్రికెట్ జట్టు అద్భుత ప్రదర్శన చేసి ఐర్లాండ్‌ను 275 పరుగుల తేడాతో ఓడించింది.ఈ అద్భుత విజయంతో ఇంగ్లండ్ 2-0తో సిరీస్‌ని కైవసం చేసుకుంది. ఈ విజయంతో ఇంగ్లండ్ తన 31 ఏళ్ల రికార్డును బ్రేక్ చేసింది. తొలుత బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్ నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 320 పరుగులు చేసింది. ఓపెనర్ టామీ బ్యూమాంట్ 139 బంతుల్లో 150 పరుగులు నాటౌట్‌గా నిలిచింది. అలాగే ఫ్రెయా కెంప్ 47 బంతుల్లో 65 పరుగులు చేసింది. ఈ మ్యాచ్ లో టామీ బ్యూమాంట్ వన్డేల్లో 10వ సెంచరీని నమోదు చేసింది. నాట్ స్కివర్ బ్రంట్ ను అధిగమించి మహిళల %వాణ×%లో ఇంగ్లాండ్ తరపున అత్యధిక సెంచరీలు చేసిన క్రీడాకారిణిగా ఆమె నిలిచింది. లక్ష్యాన్ని ఛేదించే సమయంలో ఐర్లాండ్‌కు ఆరంభం చాలా ఘోరంగా ఉంది. ఐర్లాండ్ తొలి ఓవర్ లోనే రెండు వికెట్లు కోల్పోయింది. స్టాండ్ ఇన్ కెప్టెన్ కేట్ క్రాస్ తొలి ఓవర్‌లోనే గాబీ లూయిస్ (0), అమీ హంటర్ (2)లకు పెవిలియన్ దారి పట్టించారు. ఈ తొలి షాక్ నుంచి తేరుకోలేకపోయిన ఐర్లాండ్ జట్టు కేవలం 16.5 ఓవర్లలో 45 పరుగులకే ఆలౌటైంది. ఐర్లాండ్ జట్టులో ఉనా రేమండ్ హెూయ్ అత్యధికంగా 22 పరుగులు చేసింది. ఉనా ఒక్కటే రెండంకెల స్కోరుకు చేరుకోగా, నలుగురు బ్యాట్స్‌మెన్ ఖాతాలు కూడా తెరవలేదు. ఇంగ్లండ్ కెప్టెన్ కేట్ క్రాస్ 4 ఓవర్లలో 8 పరుగులిచ్చి మూడు వికెట్లు తీసింది. అదే సమయంలో లారెన్ ఫైలర్ 6 ఓవర్లలో 10 పరుగులిచ్చి 3 వికెట్లు తీసుకుంది. ఫ్రెయా కెంప్, జార్జియా డేవిస్ చెరో రెండు వికెట్లు తీశారు.

# నా వరల్డ్ రికార్డును బ్రేక్ చేసే మొనగాడే లేడు: మురళీధరన్



టెస్టు క్రికెట్ చరిత్రలో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా శ్రీలంక స్పిన్ దిగ్గజం ముత్తయ్య మురళీధరన్ ఉన్నాడు. టెస్టు ఫార్మాట్‌లో ఏకంగా 800 వికెట్స్ పడగొట్టాడు. 1992-2010 మధ్య 133 టెస్ట్ మ్యాచ్‌లలో ముత్తయ్య ఈ రికార్డు నెలకొల్పాడు. దివంగత లెగ్ స్పిన్నర్ షేన్ వార్న్ 145 మ్యాచ్‌లలో 708 వికెట్స్ తీసి రెండో స్థానంలో ఉన్నాడు. ఇంగ్లండ్ మాజీ పేసర్ జేమ్స్ అండర్సన్ 188 టెస్టుల్లో 704 వికెట్స్ తీశాడు. ముత్తయ్యకు దరిదాపుల్లో కూడా ఎవరూ లేరు. దాంతో తన రికార్డును ఏ బౌలర్ బ్రేక్ చేయలేదని మాజీ ఆఫ్ స్పిన్నర్ అంటున్నాడు. ప్రస్తుత క్రికెటర్లు టీ20 ఫార్మాట్‌పైనే దృష్టి సారిస్తున్నారని, అందుకే తన రికార్డు దరిదాపుల్లోకి కూడా ఎవరూ రావడం లేదన్నాడు. అదే సమయంలో టెస్టు క్రికెట్ భవిష్యత్తుపై ముత్తయ్య మురళీధరన్ ఆందోళన వ్యక్తం చేశాడు. ఇంగ్లీష్ వార్తాపత్రిక డైలీ మెయిల్‌తో మాట్లాడుతూ'ప్రతి దేశం ఏడాదిలో ఆరు లేదా ఏడు టెస్ట్ మ్యాచ్‌లు మాత్రమే ఆడుతుంది. ఇంగ్లండ్, ఆస్ట్రేలియా యాషెస్ సిరీస్ ఆడుతున్నాయి. ఈ సిరీస్‌కు ప్రేక్షకాదరణ ఉండొచ్చు. కానీ కొన్ని దేశాల్లో చాలామంది టెస్ట్ క్రికెట్ చూడట్లేదు. దాంతో టెస్టు మ్యాచ్‌ల సంఖ్య క్రమంగా తగ్గిపోతోంది' అని అన్నాడు. 'టెస్ట్ ఫార్మాట్‌లో నా 800 వికెట్ల రికార్డును మరో బౌలర్ అధిగమించడం కష్టం. ఎందుకంటే ప్రస్తుత క్రికెటర్లు పొట్టి ఫార్మాట్‌లో ఆడేందుకే ఎక్కువగా ప్రాధాన్యం ఇస్తున్నారు. మా కాలంలో ఆటగాళ్లకు 20 ఏళ్ల కెరీర్ ఉండేది. ఇప్పుడు క్రికెటర్ల కెరీర్ పూర్తిగా తగ్గిపోయింది' అని ముత్తయ్య మురళీధరన్ చెప్పాడు. ప్రస్తుత ఆటగాళ్లలో నాథన్ లైయన్ (530), ఆర్ అశ్విన్ (516) మాత్రమే 500 వికెట్ల క్లబ్ లో ఉన్నారు. ఈ ఇద్దరు మరో 2-3 ఏళ్లు ఆడే అవకాశముంది. 800 వికెట్ల మార్క్‌ను వీరు అందుకోవడం అసాధ్యమే.


GS9TV తెలుగు
తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

అతి కొద్ది కాలంలోనే ప్రజలకు ప్రజాప్రతినిధులకూ వారధి గా ప్రదర్శింపబడుతున్న
GS9TV కేబుల్ ఛానల్ , తెలంగాణ వీణ తెలుగు దినపత్రికకు
అన్ని జిల్లాల నుండి విలేకరులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి.
సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు
8328209811
9703024024


# అక్షరహాసన్‌తో తనూజ్ వీర్వాణి బ్రేకప్

## - ప్రైవేట్ ఫోటోలు లీకే కారణమని పుకార్లు



కమల్ హాసన్ కుమార్తె అక్షర హాసన్‌తో నాలుగేళ్ల డేటింగ్‌లో ఉన్న తర్వాత బాలీవుడ్ నటుడు తనూజ్ వీర్వాణి ఆమెకు బ్రేకప్ చెప్పారు. తాజాగా వీరి బ్రేకప్‌కు గల కారణాన్ని ఓ ఇంటర్వ్యూలో పంచుకున్నారు. గతంలో అక్షర హాసన్ ప్రైవేట్ ఫొటోలు ఆన్‌లైన్‌లో లీక్ కావడంపై స్పందించారు. బ్రేకప్ అయిన తర్వాత కూడా నేను అక్షరతో మాట్లాడుతూనే ఉన్నాను. ప్రేమలో ఉన్న వ్యక్తులు పరస్పరం ఒకరినొకరు గౌరవించుకోవాలి. ఒకరికోసం ఒకరు అండగా నిలబడాలి. మా ఇద్దరికీ ఆ విషయంలో విభేదాలు వచ్చాయి. అందుకే విడిపోయాం. ఆమె ప్రైవేటు ఫొటోలు లీక్ అయిన కారణంగా నేను బ్రేకప్ చెప్పలేదు. కానీ.. ఆ వివాదం తర్వాత మా ఇద్దరికీ దూరం పెరిగింది. అవి నా కారణంగా లీక్ అయ్యాయని ఆమె భావించింది. అందుకే అవసరం ఉన్నప్పుడు ఆమె నాకు అండగా నిలబడలేకపోయింది. ఈ విషయంలో నేను ఆమెను నిందించాలని అనుకోవడం లేదు.. ఎందుకంటే ఎవరి కారణాలు వాళ్లకు ఉంటాయని చెప్పారు. గతంలోనూ ఈ విషయంపై తనూజ్ మాట్లాడారు. 'నేను అక్షర ప్రైవేటు ఫొటోలు లీక్ చేసినట్లు ఎన్నో పత్రికల్లో రాశారు. ఈ విషయాన్ని ఆమె ఖండించలేకపోయింది. వ్యక్తిగతంగా నన్ను నమ్మినప్పటికీ బయట ప్రపంచానికి మాత్రం నా తప్పులేదని ఒక్క ప్రకటన కూడా ఇవ్వలేకపోయింది. ఆ విషయంలో ఎంతో బాధపడ్డాను. అక్షర ఫొటోలు లీక్ అవ్వడంపై నిజం ఎప్పటికైనా బయటకు వస్తుందని నమ్ముతున్నానని తనూజ్ వీర్వాణి వివరించారు.

# చిత్రీకరణ ముగింపులో రాజసాబ్




ప్రభాస్ కథానాయకుడిగా నటిస్తున్న 'రాజా సాబ్' చిత్రీకరణ పరుగులు పెడుతోంది. ప్రస్తుతం హైదరాబాద్ పరిసరాల్లో ప్రభాస్, కథానాయికలు, కొద్దిమంది హాస్యనటులపై కీలక సన్నివేశాల్ని తెరకెక్కిస్తున్నారు. మారుతి దర్శకత్వంలో టి.జి.విశ్వప్రసాద్ నిర్మిస్తున్న చిత్రమిది. మాళవిక మోహనన్, నిధి అగర్వాల్‌తోపాటు మరో కథానాయిక ఇందులో నటిస్తోంది. హారర్ అంశాలతో కూడిన రొమాంటిక్ చిత్రమిది. ప్రభాస్ స్టైలిష్ అవతారంలో సందడి చేయనున్నారు. ప్రభాస్ చేతిలో చాలా సినిమాలే ఉన్నా, కొంతకాలంగా 'రాజా సాబ్' సినిమాపైనే దృష్టి కేంద్రీకరించారు. దాంతో సినిమా శరవేగంగా సాగుతోంది. వచ్చే వేసవి సందర్భంగా ఏప్రిల్ 10న ఈ సినిమాని పాన్ ఇండియా స్థాయిలో ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తారు. ప్రభాస్ సినిమాలకు తగ్గట్టుగానే భారీ హంగులతో 'రాజాసాబ్' రూపొందుతోంది. తమన్ స్వరాలు సమకూరుస్తున్నారు.

# 27న విడుదలకు సిద్ధంగా దేవర




## - చిత్ర ప్రమోషన్‌లలో తారలు బిజీ

ఎన్టీఆర్ హీరోగా కొరటాల శివ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం 'దేవర' భారీ అంచనాల మధ్య సెప్టెంబర్ 27న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకురానుంది. ఇప్పటికే పాటలతో పలు రికార్డులు సొంతం చేసుకున్న ఈ సినిమా తాజాగా మరో ఘనతను తన ఖాతాలో వేసుకుంది. ఇటీవల ఓవర్సీస్‌లో దీని ప్రీసేల్ టికెట్ బుకింగ్స్ ఓపెన్ చేసిన సంగతి తెలిసిందే. దీంతో టికెట్స్ హాట్ కేకుల్లా అమ్ముడవుతున్నాయి. యాక్షన్ డ్రామాగా ముస్తాబవుతోన్న ఈ సినిమా ట్రైలర్ నేడు విడుదల కానుంది. ఇది రిలీజ్ కావడానికి ముందే ఓవర్సీస్‌లో ప్రీసేల్ బుకింగ్‌తో మిలియన్ డాలర్ల మార్క్‌ను చేరుకుంది. దీంతో నార్త్ అమెరికన్ బాక్సాఫీస్‌లో అత్యంత వేగంగా టికెట్ల ప్రీసేల్ ద్వారానే వన్ మిలియన్ డాలర్ల మార్క్‌ను చేరిన సినిమాగా 'దేవర' నిలిచింది. ట్రైలర్ కూడా రిలీజ్ కాకముందే ఈ ఘనత సాధించిన మొదటి భారతీయ చిత్రంగా రికార్డు నెలకొల్పింది. దీంతో ఎన్టీఆర్ అభిమానులు సంబరపడుతున్నారు. ట్రైలర్ రిలీజ్ అయ్యాక ఈ సంఖ్య మరింత పెరిగి మరిన్ని రికార్డులు నెలకొల్పే అవకాశముందని అనుకుంటున్నారు. ముంబయిలో 'దేవర' ప్రమోషన్స్ ఫుల్ స్వింగ్‌లో జరుగుతున్నాయి. ఎన్టీఆర్, జాన్వీకపూర్, సైఫ్ అలీఖాన్‌లు వరుస ఇంటర్వ్యూల్లో పాల్గొని సినిమా విశేషాలు పంచుకుంటున్నారు. ఈ సినిమాతో జాన్వీ కపూర్ టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇస్తున్నారు. సైఫ్ అలీఖాన్ విలన్‌గా నటిస్తున్నారు. విస్మరణకు గురైన ఓ తీర ప్రాంత నేపథ్య కథతో ఈ చిత్రం తెరకెక్కుతోంది. రెండు భాగాలుగా ఇది ప్రేక్షకుల ముందుకురానుంది.

# యాక్సిడెంట్ అయ్యింది.... కోలుకుంటున్నా

## - ఇన్‌స్టాలో పోస్ట్ పెట్టిన నటి రష్మిక మందన్నా



సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే...నటి రష్మిక మందన్నా ఈ మధ్య ఎక్కువగా కనిపించడం లేదు. ఆమెపై ఎలాంటి వార్తలు వినిపించలేదు. ఈక్రమంలో తాజాగా రష్మిక మంధన్నానే ముందుకు వచ్చి అసలు విషయాన్ని వెల్లడించింది. గత నెల రోజులుగా నేను యాక్టివ్‌గా లేను. గత నెలలో నాకు యాక్సిడెంట్ అయ్యింది ఇప్పుడు కోలుకున్నాను అంటూ తన ఇన్స్టాలో పోస్ట్ పెట్టింది. ప్రస్తుతం వైద్యుల సూచన మేరకు ఇంట్లోనే ఉంటున్నానని, త్వరలోనే మళ్లీ షూటింగ్స్ కు హాజరవుతానని రష్మిక తెలిపింది. అంతేకగాక జీవితం చాలా విలువైనది. జాగ్రత్తగా ఉండండి. రేపనేది ఉంటుందో లేదో తెలీదు. హ్యాపీగా జీవించండిస అంటూ తన పోస్ట్‌లో రాసుకొచ్చింది. ఇప్పుడీ పోస్టు సామాజిక మాధ్యమాల్లో బాగా వైరల్ అవుతుంది. ఇదిలాఉండగా అసలు ప్రమాదం ఎలా జరగింది, షూటింగ్‌లో అయిందా లేక ట్రావెలింగ్‌లో ఏమైనా అయిందా అనే విషయాన్ని చెప్పలేదు. రష్మిక స్పీడుగా కోలుకోవాలని ఆమె అభిమానులు ప్రార్ధిస్తున్నారు. ఇక రష్మిక నటించిన పుష్ప2, కుబేర సినిమాలు ఈ డిసెంబర్‌లో విడుదలవనుండగా సల్మాన్‌ఖాన్‌తో చేస్తున్న బాలీవుడ్ చిత్రం సికిందర్ వచ్చే సంవత్సరం రంజాన్‌కు రిలీజ్ కానుంది. ఇవిగాక రెయిన్ బో, ది గర్ల్‌ఫ్రెండ్ అనే రెండు తెలుగులో చిత్రాల్లో ప్రస్తుతం రష్మిక నటిస్తోంది.

# సల్మాన్ సికిందర్‌లో కాజల్ అగర్వాల్



బాలీవుడ్ స్టార్ యాక్టర్ సల్మాన్ ఖాన్ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న ప్రాజెక్ట్ 'సికందర్'. కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ ఏఆర్ మురుగదాస్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని నడియాద్వాలా గ్రాండ్‌సన్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై సాజిద్ నడియాద్వాలా తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా 2025 ఈద్ కానుకగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల చేయనున్నారు. సికిందర్‌లో కన్నడ భామ రష్మిక మందన్నా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుందని తెలిసిందే. తాజాగా ఈ మూవీలో మరో భామ కూడా చేరిపోయింది. ఇంతకీ ఎవరా బ్యూటీ అనుకుంటున్నారా..? టాలీవుడ్ కలువ కండ్ల సుందరి కాజల్ అగర్వాల్ మరో ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తున్నట్టు వచ్చిన వార్తలు నిజమయ్యాయి. సికిందర్ టీంలోకి కాజల్‌కు స్వాగతం పలుకుతూ.. సెట్స్‌లో జాయిన్ అయిన విషయాన్ని సోషల్ మీడియా ద్వారా తెలియజేశారు. మరి మురుగదాస్ ఈ ఇద్దరు భామలను ఎలాంటి పాత్రల్లో చూపించబోతున్నాడన్నది సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. సమాజంలోని అవినీతి, నేరాలకు వ్యతిరేకంగా పోరాడే వ్యక్తి కథ నేపథ్యంలో సికిందర్ ఉండబోతుందని బీటౌన్ సర్కిల్ సమాచారం. ఓ వైపు ఎమోషన్స్‌ను హైలెట్ చేస్తూనే.. మరోవైపు హై ఆక్టేన్ యాక్షన్ సీక్వెన్స్‌తో సికిందర్ సాగనుందట. ఈ చిత్రంలో పాపులర్ యాక్టర్ సత్యరాజ్ కీలక పాత్ర పోషిస్తున్నాడు.












Published and Printed by Vulloju Srinivas On Behlf of Sri Veena Publications Printed at Telalangana Veena Flat NO: 204 Mythri Apartments, Opp Bsnl Office Ecil,Kapra,Med
Responsibble for Selection of News Under The PRB ACT, Phone Number: 040 35668720, RNI Reg N0: TELTEL/12280 Reproduction in Whole or in Part Without Written